



● బ్యాంక్ ఆఫ్ ఇండియా శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్, పెమ్మసాని, నారాయణ, శ్రావణ్‌కుమార్

ఆర్థిక నగరానికి.. అంకురార్పణ



ఇన్సూరెన్స్ కార్యాలయాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు లోకేశ్, కేశవ్





ఇక ఆర్థిక కేంద్రంగా అమరావతి

- ఒకేచోట 13 బ్యాంకులు కొలువుదీరేలా ప్రణాళిక
- రాజధానిలో బ్యాంక్ కార్యాలయాలకు శంకుస్థాపన
- భూమిపూజ చేసిన నిర్మలాసీతారామన్, చంద్రబాబు
- ప్రజాప్రతినిధులు, రైతుల సమక్షంలో అట్టహాసంగా కార్యక్రమాలు

ప్రజా రాజధానిగా పరుగులు పెడుతున్న అమరావతి.. ఇక ఆర్థిక కేంద్రంగా మారనున్నది. ప్రధాన బ్యాంకులు అమరావతి కేంద్రంగా కార్యకలాపాలకు అంకురార్పణ జరిగింది. రాజధానిలో ఆయా బ్యాంకులకు కేటాయించిన స్థలాల్లో శుక్రవారం భూమిపూజ జరిగింది. ముంబై నుంచి వచ్చిన ఆర్థిక దిగ్గజ సంస్థల ప్రతినిధులు, బ్యాంకుల ప్రధాన అధికారులు, రాజధాని రైతులు, ఉపముఖ్యమంత్రి, మంత్రుల సమక్షంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ఈ వేడుక కోసం ఆర్థికశాఖకు సంబంధించిన ప్రముఖులు అమరావతిలో కొలువుదీరారు. రాజధానిలో బ్యాంకింగ్ రంగం బలోపేతం కావడంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం చేరువ కానుందని వారు ప్రకటించారు.

అమరావతి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతిలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. రాజధాని నగరం అమరావతిలో ఒకే చోట 13 బ్యాంకులు కొలువుదీరేలా ఆర్థిక నగరానికి శుక్రవారం అంకురార్పణ జరిగింది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర మంత్రుల సమక్షంలో అట్టహాసంగా బ్యాంకు కార్యాలయాలకు శంకుస్థాన జరిగింది. రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలోని బ్లాక్ 1 వద్ద ఏర్పాటు చేసిన 13 జాతీయ, (మిగతా 8వ పేజీలో)



చంద్రబాబుకే సాధ్యం

దేశంలో తొలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను సైబరాబాద్‌లో చంద్రబాబు నిర్మించారు. అమరావతిలో ఆర్థిక రాజధానిగా ఫైనాన్షియల్ స్ట్రీట్‌ను నిర్మించే అవకాశం ఆయనకే రావడం అసాధారణం. నాడు హైదరాబాద్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అమలు చేసిన కార్యక్రమాలు నేడు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చి ఆర్థిక ఫలాలు అందిస్తున్నాయి. ఎంతో క్లిష్టమైన ఈ బాధ్యతని ఆయన తన భుజాలపై మోసి విజయం సాధిస్తారు. - నిర్మలా సీతారామన్





మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, హాజరైన వివిధ బ్యాంకుల ప్రతినిధులు


ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం

- దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు
- ఆర్ఎస్‌కే తనిఖీలో రైతులతో కలెక్టర్ వినోద్‌కుమార్

అమృతలూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గోవాడ రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే)ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. 2 వేలు గోనె సంచులు, టార్పాలిన్ పట్టాలను అధికారులు అందజేస్తారని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ధాన్యం విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తమ కార్యాలయానికి తెలపాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు, తహసీల్దారు కూచిపూడి నెహ్రూబాబు, ఎంపీడీవో మారుతీశేషమాంబ, ఏవో భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గోవాడలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్



దిత్వా.. అలర్ట్

- తుఫాన్‌తో జిల్లాకు వర్ష సూచన
- నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

దిత్వా రూపంలో మరో తుఫాన్ దూసుకువస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో బలపడిన దిత్వా తుఫాన్ ప్రభావం గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలపై ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. తుఫాన్ ప్రభావంతో శనివారం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 50 నుంచి 70 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు చెట్ల కింద నిలబడరాదని విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రైతు కంట కునుకు కరువు...

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో వరి సాగు చేసిన రైతు కంట కునుకు కరువైంది. మొన్నటి దాకా మొంథా తుఫాన్ ప్రభావం వల్ల అల్లాడిపోయిన రైతుల్లో దిత్వాతో ఆందోళన నెలకొంది. చాలా చోట్ల కోసిన ధాన్యం చేలల్లోనే ఉంది. కళ్లాల్లో ఉన్న ధాన్యం వర్షాలకు తడిస్తే మొలకెత్తే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో పత్తి రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. వర్షంతో పంట పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం కనిపిస్తోంది. ఇప్పటికే పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉందని సీసీఐ కొనుగోలు చేయడం లేదు. తేమ శాతం 15 నుంచి 22 వరకు ఉండగా సీసీఐ 12 శాతం లోపు తేమ ఉంటేనే మద్దతు ధర చెల్లిస్తామని సీసీఐ చెబుతుంది. ఈ పరిస్థితి లో తీసిన పత్తిని ఇంట్లో నిల్వ ఉంచే అవకాశం లేని రైతులు క్వింటాల్ రూ.5 వేల నుంచి రూ.6 వేలకు విక్రయిస్తున్నారు. ఇప్పుడు మళ్లీ తుఫాన్ వస్తే మరో నెల వరకు పత్తిలో తేమ శాతం తగ్గే అవకాశం ఉండదు.

బర్లీ.. బంద్

- అదనపు కొనుగోళ్లు లేనట్లే
- మార్క్‌ఫెడ్ నిర్ణయంతో రైతుల్లో నిరాశ
- బకాయిలు విడుదల.. ప్రాసెసింగ్‌కు టెండర్లు



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

రైతుల వద్ద ఇంకా బర్లీ పొగాకు నిల్వలు గణనీయంగానే ఉన్నాయి. రైతుల వినతి మేరకు అదనపు కొనుగోళ్లకు అనుమతి ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. మొంథా తుఫాన్ ధాటికి బర్లీ పొగాకుకు కూడా నష్టం జరిగిందని, అదనపు కొనుగోళ్లకు కొన్ని మినహాయింపులతో అనుమతి ఇవ్వాలని రైతులు అభ్యర్థించారు. ఈ పరిస్థితుల్లో త్వరలో అదనపు కొనుగోళ్లకు అనుమతి వస్తుందని రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే వారిని నిరాశ పరుస్తూ మార్క్‌ఫెడ్ నిర్ణయం తీసుకుంది. బర్లీ కొనుగోళ్ల అంకం ముగిసినట్లేనని, అదనపు సేకరణ లేదని రాష్ట్రస్థాయి అధికారులు స్పష్టం చేశారు. కానీ ఇంకా క్షేత్రస్థాయిలో దాదాపు 40,000 క్వింటాళ్ల బర్లీ పొగాకు నిల్వలు ఉన్నట్లు అధికారులే చెబుతున్నారు. అయినా ఇకపై కొనేది లేదనే మార్క్‌ఫెడ్ నిర్ణయంపై రైతుల్లో నిరాశ వ్యక్తమవుతోంది. ప్రభుత్వం పునరాలోచించి కనీసం మరో 20,000 క్వింటాళ్ల బర్లీ పొగాకును సేకరించడానికి అనుమతి ఇవ్వాలనే అభ్యర్థనలు రైతుల నుంచి వస్తున్నాయి. మార్క్‌ఫెడ్ తీసుకున్న నిర్ణయం పట్ల స్థానికంగా ఉండే నేతల్లోనూ అసంతృప్తి కనబడుతుండడం గమనార్హం.

కేటాయించిన నిధుల సంగతేంటి..

బర్లీ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం ఆరంభంలోనే మార్క్‌ఫెడ్ రూ.273 కోట్లను కేటాయించింది. ఈ నిధులన్నీ బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాలోని బర్లీ రైతుల మేలు కోసం కేటాయించినవే. అయితే కేటాయించిన నిధుల్లో ఇంకా రూ.123 కోట్లు మిగులు ఉన్నట్లు గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి. బర్లీ (మిగతా 8వ పేజీలో)

సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విభిన్న ప్రతిభావంతుల పీజీఆర్ఎస్‌లో జేసీ

బాపట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జేసీ భావన వశిష్ఠ తెలిపారు. నాల్గో శుక్రవారం సందర్భంగా కలెక్టరేట్‌లో ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం



సమస్యలు తెలుసుకుంటున్న జేసీ భావన వశిష్ఠ

తహసీల్దార్లతో నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం సరికాదన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతిఅర్జీని తక్షణమే పరిష్కరించాలన్నారు. డిసెంబరు 1న నూరు శాతం పింఛన్ పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా నుంచి అద్దంకి నియోజకవర్గంలో ఐదు మండలాలు విడిపోతున్నాయని, ఈ గజిట్ నోటిఫికేషన్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రజలు నుంచి అభ్యంతరాలు స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



గుడిపాడులో రోడ్లును ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయం

రోడ్ల ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి

మేదరమెట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కొరిశపాడు మండలం పి.గుడిపాడులో రూ.1.77 కోట్లతో నిర్మించిన తారురోడ్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోకి మార్చడంతో పాటు అద్దంకిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జిల్లాలో లక్ష 56 వేల మంది రైతులకు పెట్టుబడి సాయం అందించామన్నారు. నియోజకవర్గంలోని 1922 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందించామన్నారు. రూ.58 కోట్లతో జలజీవన్ మిషన్ కింద నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి తాగునీటి సరఫరా పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వరగాని పద్మావతి, ట్రాన్స్‌కో ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, తహసీల్దారు జీవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రసేన్, టీడీపీ మండల అధ్యక్షుడు సిబోతుల సత్యనారాయణ, నాయకులు కొట్టే రవీంద్ర, మందా నాగేశ్వరరావు, ఆమోస్, మేదరమెట్ల శ్రీనివాసరావు, జాగర్లమూడి జయకృష్ణ, నాదెండ్ల కోటేశ్వరరావు, కారుసాల బాబు, శానం వెంకటేశ్వర్లు, భవాని ప్రసాద్ రెడ్డి, జాగర్లమూడి వీ రాంజనేయులు, చింతం సుబ్బారావు, నేరెళ్ల సుబ్బయ్య, గండే ఏస్కేల్, కరిచేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి రవికుమార్

మెగా పేరెంట్స్ మీటింగ్.. 5న

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి ● వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

చెరుకుపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 5న జిల్లాలో మెగా పేరెంట్స్ మీటింగ్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ఆయన శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా పేరెంట్స్ మీటింగ్, వరి కొనుగోలు, రైతన్నా మీ కోసం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో తప్పనిసరిగా మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ మీటింగ్‌లో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాన్ని అందజేయాలన్నారు. వచ్చే నెల 5కల్లా పదో తరగతి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో జిల్లా వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ పట్టలను రైతులకు అందజేస్తామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్‌కు 7702806804కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.

మూఢం.. శుభకార్యాలకు విరామం



ఫిబ్రవరి 17 వరకు ముహూర్తాలు లేవు



ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు దాదాపు మూడు నెలల పాటు శుభ కార్యాలకు మంచిరోజులు లేవు. శుక్రమౌఢ్యం వల్ల ఒక్క శుభ ముహూర్తం ఉండదు. శుభకార్యాలతో పాటుగా గృహ ప్రవేశాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలు కూడా చేసుకోకూడదు.

- తుర్లపాటి ఉమామహేశ్వరశర్మ, కోటప్పకొండ

చీరాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రహాల స్థితిని బట్టి కర్మ కాలాలు లేదా మూఢమి లాంటివి జ్యోతిష శాస్త్రం ద్వారా వినిపించే మాటలు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలకు విరామం రానుంది. ఈ నెల 26న మార్గశిర మాసం శుద్ధ సప్తి నుంచి ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17వ తేదీ వరకు కొనసాగనుంది. దీంతో 83 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు.

- ఫిబ్రవరి 17 వరకు శుక్ర మౌఢ్యమి
- మూడు నెలల పాటు ముహూర్తాలు నిల్
- 82 రోజుల తర్వాతే శుభ ముహూర్తాలు
- పలు రంగాలపై ఆర్థిక ప్రభావం

పవిత్ర తిథులు

మార్గశిర, మాఘ, పాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. ఈ సారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలు ఉండగా.. పుష్యమాసం శూన్య మాసం అవుతుంది. ఇక (మిగతా 8వ పేజీలో)

సాధ్యమైనంత త్వరలో..

అమరావతి నుంచే కార్యకలాపాలు

● ఏపీ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి



బ్యాంకు ప్రధాన కార్యాలయ శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, పక్కన చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి

గుంటూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో శంకుస్థాపన కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. జాతీయ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ కె.ప్రమోద్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రాష్ట్ర వ్యాప్తంగా 1,351 శాఖలున్నట్లు తెలిపారు. కోటి ముప్పై లక్షల ఖాతాదారులకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తూ.. రాష్ట్రంలో అగ్రగామి బ్యాంకుగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రధాన కార్యాలయం గుంటూరు బ్రాడీపేటలో పనిచేస్తోందని, అమరావతిలో కేటాయించిన స్థలానికి నిర్మాణ అనుమతులు లభించిన వెంటనే నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సాధ్యమైనంత త్వరలో ప్రధాన కార్యాలయాన్ని గుంటూరు నుంచి అమరావతికి మార్చే దిశగా చర్యలు వేగవంతం చేస్తున్నామని చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా కొత్త భవనం పూర్తయిన తరువాత బ్యాంక్‌లోని అన్ని కీలక కార్యకలాపాలు అమరావతి నుంచే పర్యవేక్షించబడతాయని ఆయన స్పష్టం చేశారు.

జడ్పీకి శఠగోపం

● నాదెండ్ల క్వారీ భూమి లీజులో చిత్రాలు
● వసూలు చేసుకునే అద్దె నెలకు రూ.లక్ష
● జిల్లా పరిషత్‌కు చెల్లించేది రూ.14,583
● ఏ పార్టీ అధికారంలో ఉన్నా వారికే టెండర్

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి): రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న నానుడి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ విషయంలో నిజమవుతోంది. వజ్రం కంటే విలువైన భూములు ఉన్నా వాటి ద్వారా వచ్చే ఫలసాయం మాత్రం పరులపాలవుతోంది. ఇందుకు నాదెండ్ల మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న క్వారీ భూమి చక్కని ఉదాహరణ. మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఈ భూమికి నెలకు అద్దె రూపేణా రూ.లక్ష వరకు ఆదాయం చేకూరుతోంది. కానీ జిల్లా పరిషత్‌కు వచ్చేది మాత్రం రూ.14,583 మాత్రమే. మిగిలిన సొమ్మంతా ప్రయివేట్ వ్యక్తులు హాయిగా అనుభవిస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశం జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. సదరు స్థలాన్ని ఎప్పటి నుంచో పాడుకుంటూ అద్దెను అప్పనంగా అనుభవిస్తున్న వ్యక్తికి కొందరు అధికారులు వంతపాడటం వివాదాస్పదమైంది.

అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా

నాదెండ్ల మండలంలోని గణపవరం గ్రామంలో సర్వే నంబరు 528/సీ/ఏ1లో జిల్లా పరిషత్‌కు 1.12 ఎకరాల భూమి ఉంది. అందులోని 30 సెంట్లకు సెప్టెంబరు 4న వేలం నిర్వహించారు. దానికి సంవత్సరం అద్దె రూ.1.75 లక్షలు చొప్పున చెల్లించేందుకు ముందుకు వచ్చిన వారికి లీజు ఖరారు చేసినట్లు జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశంలో 703 తీర్మానం ప్రవేశ పెట్టారు. వాస్తవానికి సదరు స్థలాన్ని ప్రస్తుతం పాడుకున్న వ్యక్తులే దశాబ్దాలుగా లీజు పొందుతూ వస్తున్నారు.



గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం

గతంలో కేవలం రూ. 10 వేల నుంచి రూ.15 వేల వరకు మాత్రమే అద్దె చెల్లించే వారు. గడచిన మూడేళ్లలో మాత్రమే అద్దె పెంచుతూ వచ్చారు. జిల్లా పరిషత్ స్థలం వెనుక లీజు దారునికి ఆరు ఎకరాల పొలం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. అందులో రెండు ఎకరాల్లో కళాశాల ఉండగా, మిగిలిన నాలుగు ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్ వేసినట్లు సమాచారం. ఆ మొత్తం స్థలంలోకి జడ్పీ స్థలం దాటి వెళ్లాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఏ పార్టీ అధికారంలో ఉన్నా జిల్లా పరిషత్ స్థలాన్ని వారికే లీజుకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

అన్నీ వ్యాపార దుకాణాలే

వివాదాస్పదమైన గణపవరం జడ్పీ స్థలంలో క్యాటరింగ్ పాయింట్, చికెన్ స్టాల్స్, టీ కొట్లు, మెకానిక్ షాపులు ఉన్నాయి. వారిలో ఒకరు రూ.40 వేలు, మరికొందరు రూ. 20 వేలు నుంచి రూ. 10 వేల వరకు అద్దెలు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద నెలకు రూ.లక్ష తగ్గకుండా అద్దె వసూలు అవుతున్నట్లు సమాచారం. అయినా జడ్పీకి వచ్చేది మాత్రం నామ మాత్రమే.

ఎవరినీ రానివ్వకుండా

సాధారణంగా ప్రభుత్వ స్థలాలు లీజు ప్రక్రియ అంటే అందరికీ టెండర్ వేసే అవకాశం కల్పించాలి. కానీ, వివాదాస్పద స్థలం వేలానికి మాత్రం.. మండలస్థాయి అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. టెండర్లు వేసేందుకు ఎవర్నీ రానివ్వకుండా.. అడ్డుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే జడ్పీ స్థాయీ సంఘం సమావేశంలోనూ సదరు స్థలం టెండర్ ప్రక్రియకు సంబంధించిన తీర్మానం ఆమోదించేది లేదని జడ్పీటీసీలు భీష్మించారు. ఇదే విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. మరి ఈ విషయంలో జడ్పీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

ఏసీబీ, విజిలెన్స్ కేసులు సత్వరమే పరిష్కరించాలి

● 384 గ్రేడ్-2 హాస్టల్ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి
● బీసీ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీకి విజ్ఞప్తి



బీసీ సంక్షేమశాఖ చీఫ్ సెక్రటరీకి వినతిపత్రం అందజేస్తున్న కేసన

గుంటూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ అయిన ఉద్యోగుల ఏసీబీ, విజిలెన్స్ కేసులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడంతో పెన్షన్, పదవీ విరమణ ప్రయోజనాలేవీ అందక ఇబ్బందులు పడుతున్నారని, సత్వరమే ఆయా కేసులను పరిష్కరించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ సత్యనారాయణకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు. వెలగపూడిలోని సచివాలయంలో ఈ మేరకు చీఫ్ సెక్రటరీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బీసీ హాస్టళ్ల లో ఖాళీగా ఉన్న 384 గ్రేడ్ -2 హాస్టల్ అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ముఖ్యంగా బీసీ సంక్షేమ శాఖలో పనిచేసిన ఉద్యోగులకు సంబంధించి దాదాపు 74 ఏసీబీ/విజిలెన్స్ కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిలో ఏసీబీ వద్ద 7, కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ వద్ద రెండు, గవర్నమెంట్ వద్ద 33, డైరెక్టర్ బీసీ సంక్షేమ శాఖ వద్ద 4, వివిధ జిల్లా అధికారుల స్థాయిలో 26, అలానే కోర్టులలో రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ విధంగా వివిధ స్థాయిలలో దీర్ఘకాలికంగా కేసులు పెండింగ్‌లో ఉండడం వల్ల ఉద్యోగులు ఎంతో మానసిక వేదన చెందుతున్నారన్నారు. వీరిలో కొంతమంది ఉద్యోగులు ఇప్పటికే పదవీ విరమణ పొంది, పూర్తిస్థాయి పెన్షన్ గాని ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందలేకపోతున్నారన్నారు. సంబంధిత శాఖల పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

30,872 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 24,794 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 30,872 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 6,632 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	10000	13500
334	10000	17000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	11000	15000	334	11000	17000
273	----	-----	నెంబరు. 5	10500	15800
341	10500	17000	273	---	----
4884	----	---	341	12000	17000
సూపర్ 10	----	----	4884	12000	14000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	15600	తేజ	10500	15300
షార్క్-1	----	---	బ్యాడిగి	11000	17700
బ్యాడిగి	10500	17600	దేవనూరు డీలక్స్	10500	16200
దేవనూరు డీలక్స్	11000	16800	తాలుకాయలు	5000	8200

మద్యం సేవించి ప్రభుత్వాస్పత్రికి రావడం సరికాదు!

●రోగుల సహాయకులతో సూపరింటెండెంట్ రమణ



రోగులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రమణ యశస్వి

గుంటూరు మెడికల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కొందరు రోగుల సహాయకులు, బంధువులు మద్యం సేవించి ప్రభుత్వాస్పత్రికి వస్తున్నారని, ఇలా రావడం సరికాదని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. శుక్రవారం మీ కోసం కార్యక్రమంలో రోగులు, వారి సహాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కొందరు విజిటర్లు ఆసుపత్రి లోపలే బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారని, ఆసుపత్రి అంతటా సీసీ కెమెరాలు ఉన్న విషయం వారు గుర్తించాలని తెలిపారు. ఆసుపత్రి దేవాలయం, రోగులే దేవుళ్లు అని భావించి వైద్యులు సేవలు అందిస్తున్నారన్నారు. రోగుల సహాయకులు, బంధువులు కూడా వైద్యులకు సహకరించాలని ఆయన కోరారు. రోగులు, వారి బంధువుల ఓర్పు, సహనం, వైద్యుల పనిని సులభతరం చేయడంతో పాటు రోగులు త్వరగా కోలుకొనేలా చేస్తుందని డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. రోగుల సహాయకుల కోసం ఆసుపత్రిలో మధురాన్నం.. ఉచిత భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. శారదా పీఠం ద్వారా కూడా అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జాగృతి సేవా సంస్థ ప్రతినిధి నాగరాజుకుమారి పండ్లు పంపిణీ చేశారు.

ఏఎన్‌యూ పురుషుల వాలీబాల్ జట్టు ఎంపిక



వర్సిటీ వాలీబాల్ జట్టుతో సెలెక్షన్ కమిటీ సభ్యులు, ప్రిన్సిపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ

నరసరావుపేట టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు మూడు రోజులుగా కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగిందిని ప్రిన్సిపాల్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వర్సిటీ పురుషుల వాలీబాల్ జట్టుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఆటతీరు, ఫిట్‌నెస్, నైపుణ్యాలను పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కాలేజీ క్రీడాకారులు కల్యాణ్ కుమార్, ఎ.ఉమామహేశ్వరరావు, ఎం.మణికంఠరెడ్డి, జె నితిన్‌కుమార్, యూసీపీఈఎస్ఎస్‌కు చెందిన బి.మనోజ్, పి.శ్రీను, సీహెచ్ కోటి, వి.శంకర్, బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి బి.విజయ్‌కుమార్‌రెడ్డి, డి.బాలరెడ్డి, ముప్పాళ్ళ ధనలక్ష్మి కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నుంచి ఎస్కే ఉస్మాన్, ఏపీఆర్‌డీసీ నుంచి కె.శేఖర్‌బాబు, నరసరావుపేట కేబీఆర్ డిగ్రీ కాలేజ్ నుంచి బి.వెంకటేష్, వేద ఫార్మసీ కాలేజ్ నుంచి వై.అశోక్‌బాబును ఎంపిక చేశారు. స్టాండ్ బైగా కృష్ణవేణి కళాశాల నుంచి వై.కుమార్, వర్సిటీ నుంచి ఎన్.సబీర్, సీహెచ్‌బీపీఎస్ నుంచి ఎస్‌డీ అబ్బాస్, ముప్పాళ్ల ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నుంచి కె.భాను ప్రకాశ్‌లను ఎంపిక చేశారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా డాక్టర్ పి.గౌరి శంకర్, డాక్టర్ పి.శ్రీనివాస్, జె.ప్రేమ్ కుమార్, వర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ డి.సూర్యనారాయణ వ్యవహరించారు. డిసెంబరు 10 నుంచి 14వ తేదీ వరకు వరకు కాకినాడ జేఎన్‌టీయులో నిర్వహించే సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల్లో జట్టు పాల్గొంటొందని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు తెలిపారు.

ముగ్గురు డీజిల్ దొంగల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై వీర ప్రసాద్

జంగారెడ్డిగూడెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి):రాత్రి సమయాల్లో జాతీయ రహదారుల్లో నిలిపి ఉన్న లారీలలో డీజిల్ దొంగిలిస్తున్న పల్నాడు జిల్లాకు చెందిన ముదావత్ స్వామి నాయక్, ముదావత్ బాలకృష్ణ నాయక్, మురాతు శ్రీను నాయక్ అనే ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఎస్సై ఎస్.వీర ప్రసాద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం.. ఈ నెల 27వ తేదీ గురువారం తెల్లవారు జామున బైపాస్ రోడ్డులోని లారీ కార్యాలయం వద్ద ఆపిఉన్న లారీలో డీజిల్ దొంగిలిస్తుండగా లారీ డ్రైవర్ అరవడంతో అతన్ని చాకుతో చంపుతామని బెదిరించి కారులో పారిపోయారు. ఈ ఘటనపై లారీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేట్టారు. శుక్రవారం పట్టణ శివారులోని రామచర్లగూడెం సమీపంలో వాహ నాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి కారు వెనక్కి తిప్పి పారిపోతుండడంతో కారును అడ్డుకుని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు డీజిల్ దొంగిలించే ముఠా అని తేలిందన్నారు. అనేక జిల్లాల్లోని జాతీయ రహదారుల్లో నిలిపి ఉన్న వాహనాల్లో డీజిల్ దొంగింలించినట్లు విచారణలో తేలిందని ఎస్సై తెలిపారు. నిందితులు ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు. వారి నుంచి టాటా ఇండిగో కారు, కారు డిక్కీలో ఉన్న 30 లీటర్ల డీజిల్‌తో ఉన్న డబ్బా, ఏడు ఖాళీ డబ్బాలు,డీజిల్ పైపు, బ్లేడు, చాకు స్వాధీనం చేసుకున్నారు.

శంకుస్థాపనలు చారిత్రాత్మక ఘటన

● ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ

వినుకొండ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజధాని అమరావతిలో 15 బ్యాంకింగ్, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక ఘటన అని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ కారణంగానే అమరావతిలో రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అమరావతిపై విమర్శించే నోళ్లకు కళ్లు తెరిపించే అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. జగన్, వైసీపీ నేతలు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతులకు అన్ని విధాలుగా ద్రోహం చేశారని, ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రూ.1674 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. రైతుల నుంచి పంట కొనుగోలు చేసిన 24 గంటల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. జగన్ రైతులకు తీవ్ర అన్యాయం చేసిన పంట బీమాను పునరుద్ధరించి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకనే వైసీపీ కళ్లబొల్లి కబుర్లతో పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని తెలిపారు.

ఆర్డీఎస్ఎస్ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా



ఆర్డీఎస్ఎస్ పనులను పరిశీలిస్తున్న ఈఈ సింగయ్య

రెంటచింతల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో 24 గంటలు కోతల్లేని నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో రెంటచింతలలో రూ.3.35 కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయని ఏపీసీపీడీసీఎల్ ఈఈ నూతలపాటి సింగయ్య చెప్పారు. శుక్రవారం రెంటచింతల సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంటాలలో 4, పశర్లపాడు 6, మిట్టగుడిపాడు 4, రెంటచింతలలో 8 నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జనవరి 20 కల్లా పనులు పూర్తిచేయాల్సి ఉందన్నారు. అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకోవడానికి డిసెంబర్ 31 వరకు అవకాశం ఉందన్నారు. ట్రూడౌన్ చార్జీల తొలగింపుతో వినియోగదారులకు ఎంతో ఊరటకలిగిందన్నారు. సమావేశంలో ఏఈ మస్తాన్‌వలి, ఎన్‌సీసీ ప్రతినిధి సీపీ బాబయ్య, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	122, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

మరే రాష్ట్రంలో లేని విధంగా నూతన విద్యా విధానం

● ఎమ్మెల్యే ఆనందబాబు



జేబీ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ద్వారా నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం 2022లో సర్వ శిక్షా అభియాన్ నిధులు రూ.11 లక్షలతో వేమూరులో ప్రారంభించిన జేబీ పాఠశాల నూతన భవన నిర్మాణం పనులు అసంపూర్తిగా వదిలి వేశారు. అక్టోబరు నెల 24న పర్యటించిన ఎమ్మెల్యే ఆనందబాబు పాఠశాల దుస్థితిని గుర్తించి నిలిచిపోయిన పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన గడువులోగా నిర్మాణం పనులు పూర్తి చేశారు. సంబంధించిన పాఠశాల భవనాన్ని శుక్రవారం ఆనందబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వ్యవస్థలతో పాటు విద్యా వ్యవస్థను నాశనం చేశారని దాని వల్ల సమాజం కూడా దెబ్బతినే వాతావరణం సంతరించుకుందని ఆవేదన వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో విద్యావ్యాప్తి కోసం ప్రత్యేక దృష్టి పెట్టి అందుకు సంబంధించిన నిధులు కూడా పుష్కలంగా విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుమూరులో

కొండచిలువ ప్రత్యక్షం



కొండచిలువ

కొల్లూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : కొండచిలువను స్థానికులు కొట్టి చంపిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండల పరిధిలో చిలుమూరు ఎస్సీ కాలనీలో కొండ చిలువ కోళ్లను పట్టి తినబోతుండగా గమనించిన స్థానికులు కర్రలతో కొట్టి చంపారు. సుమారు 12 అడుగులు పొడవు ఉన్నట్లు చెబుతున్నారు. ఇటీవల కృష్ణానదికి వచ్చిన భారీ వరదలకు నీటి ప్రవాహంలో కొండచిలువలు కొట్టుకువచ్చాయి. వరద తగ్గిన అనంతరం కొల్లూరు కరకట్ట దిగువన అవులవారిపాలెం వెళ్లే రహదారిపై కొండచిలువను లంక గ్రామాలకు వెళ్లే ప్రజలు గమనించిన కొంతమంది సెల్‌ఫోన్‌లో కూడా చిత్రీకరించారు.

గ్రామాలలో ప్రశాంతంగా ఉండాలి

ముప్పాళ్ళ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో ప్రజలు ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు అన్నారు. మండలంలోని తొండపి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు గ్రామాన్ని జల్లెడపట్టారు. 100మంది పోలీసులు 9 బృందాలుగా ఏర్పడి, సరైన పత్రాలు లేని 31 ద్విచక్రవాహనాలు, ఒక కారు, ఒక ఆటో, ఒక గొడ్డలి, 7 కర్రలను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసులలోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పాత కేసుల నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గ్రామంలో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని, వారిపై కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ పిల్లల్ని జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సీఐ పి.కిరణ్, టౌన్ సీఐ ఎన్.నాగమల్లేశ్వరరావు, అమరావతి సీఐ వై.అచ్చయ్య, పెదకూరపాడు సర్కిల్ సీఐ సురేష్, ముప్పాళ్ళ ఎస్సై పి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

క్రీడలలో మరింత ఉత్తమ ప్రదర్శన కనబర్చాలి

● ఎస్పీ బి.ఉమామహేశ్వర్

బాపట్ల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయిలో జరగనున్న క్రీడలలో మరింత ఉత్తమ ప్రదర్శన కనబర్చాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ విద్యార్థులకు సూచించారు. ఈ నెలలో శ్రీకాకుళం, కోనసీమ జిల్లాలలో జరిగిన రాష్ట్రస్థాయి 69వ ఎస్.జి.ఎఫ్.ఐ క్రీడ పోటీలలో మెడల్స్ సాధించిన బాపట్లలోని లిటిల్‌ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని జిల్లా ఎస్పీ మెడల్స్‌తో సత్కరించి అభినందించారు. 9వ తరగతి చదువుతున్న జి.బాలసాయిమణిదీప్ శ్రీకాకుళంజిల్లా ఫలాసాలో జరిగిన అథ్లెటిక్స్‌లో 400మీటర్ల పరుగుపందెంలో అండర్-14 కేటగిరిలో పాల్గొని సిల్వర్‌మెడల్ సాధించాడు. కోన సీమలో జరిగిన ఫెన్సింగ్ క్రీడలో అండర్-17 కేటగిరిలో 10వ తరగతి చదువుతున్న ఎస్.కిరణేశ్వరరెడ్డి గోల్డ్‌మెడల్ సాధించాడు. 9వ తరగతి చదువుతున్న వి.ప్రణతిలక్ష్మీ సాయిశ్రీ అండర్-17 కేటగిరిఓల బ్రాంజ్‌మెడల్ సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు డిసెంబరు నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న 69వ జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీలకు అర్హత సాధించారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి.రమేష్, పిఇటి ఆర్.గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.


మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఎస్పీ బి.ఉమామహేశ్వర్

మాజీ సైనికులకు పోలీసు శాఖలో ఉద్యోగాలు కల్పించాలి

● మంత్రులు ఆనం, వంగలపూడిలకు తాండ్ర అభ్యర్థన

కర్లపాలెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మాజీ సైనికులందరూ అన్ని రంగాలలో అత్యుత్తమ శిక్షణ పొంది క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్నారని, వారందరికి పోలీసు శాఖలో ఉద్యోగావకాశాలు కల్పించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు కోరారు. తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులతో కలిసి శుక్రవారం రాష్ట్ర సచివాలయాన్ని సందర్శించారు. ఈ క్రమంలో భాగంగా మంత్రులను సచివాలయాల బ్లాక్‌లలో సాంబశివరావు కలిసి మాజీ సైనికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. ఇరువురు మంత్రులు తాము చెప్పిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్, ట్రెజరర్ కె.ఉమామహేశ్వరరావు, స్టేట్ కమిటీ టెక్నికల్ ఇన్‌చార్జి అడపా శంకర్, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధరావుపాల్గొన్నారు.


దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో తాండ్ర సాంబశివరావు తదితరులు

హెచ్‌ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

● దిశ బాపట్ల స్టాఫ్ సీఎస్‌వో చైతన్య

బాపట్ల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు ప్రకారం బాపట్ల జిల్లా వైద్యశాఖలో భాగమైన ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్‌ఐవి-ఎయిడ్స్ (దిశ) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పీఎస్‌కే కాలేజి ఆఫ్ నర్సింగ్ బాపట్లలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో హెచ్‌ఐవీని ఏవిధంగా అరికట్టవచ్చు అనే దానిపై నర్సింగ్ విద్యార్థులు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగియుండాలని దిశ బాపట్ల స్టాఫ్ సీఎస్ఓ చైతన్య అన్నారు. హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై వ్యాసరచన పోటీలు, పోస్టర్ మేకింగ్‌పై కాంపిటేషన్స్ నిర్వహించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పేర్లి సునీల్, సీపీవో కిరణ్, గ్రామ సిరి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న దిశ బాపట్ల స్టాఫ్ సీఎస్‌వో చైతన్య

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

బాపట్ల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు వ్యాయామం చేయటం వలన ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుందని జేబీఎస్ జిమ్ నిర్వాహకులు బాజి, సాయిదాబి అన్నారు. బాపట్ల జేబీఎస్ జిమ్ ఆధ్వర్యంలో శుక్రవారం బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో మొదటి బహుమతి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన షేక్ మన్సూర్ సాధించగా, రెండో బహుమతి చీరాల సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కామరాజుగడ్డ సాయిచరణ్ సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు నజీర్, జిమ్ ట్రైనీ రాము తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న జేబీఎస్ జిమ్ నిర్వాహకుడు బాజి

గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

పిట్టలవానిపాలెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్లపాలెం, యాదవపాలెం, ఎస్టీకాలనీ, ప్రాథమికోన్నత పాఠశాలలో బాపట్ల సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి తమ తల్లిదండ్రుల మొబైల్ ఫోన్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. గుడ్‌టచ్,బ్యాడ్‌టచ్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. కార్యక్రమంలో శక్తి బృందం సభ్యులు కానిస్టేబుల్ కుటుంబరావు, నాయక్, ఉమెన్ మహిళా కానిస్టేబుల్ నారాయణమ్మ, మహిళా పోలీసు బొలగాని లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థుల తల్లిదండ్రులకు మొబైల్ ఫోన్‌లో శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేసిన శక్తిబృందం సభ్యులు


అర్జీదారుల నుంచి వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుందాం

● ఎమ్మెల్యే ఆనందబాబు

చుండూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజల మధ్యకు మనం వెళదాం మరింత దగ్గరిగా వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మనమే బాధ్యత భుజాన వేసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అధికారులకు సూచించారు. చుండూరులో శుక్రవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో పరిష్కారం కావాలన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజల నుంచి వచ్చిన 70 ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించాలని, వాయిదాల పద్ధతి విడనాడాలని దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న 13 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌వోసిలను వైద్య చికిత్స కోసం అందించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న నూతన కిట్‌లను ఆయా కేంద్రాలకు ఆనందబాబు అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణ శాఖ, వైద్య, అంగన్‌వాడీ, డ్వాక్రా అధికారులతో పాటు టీడీపీ మండల అధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, వేమూరు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, గుదేటి ఎల్లారెడ్డి, బాలకోటిరెడ్డి, కుర్రి వెంకటరెడ్డి, కంఠంనేని రాహుల్, భీమవరపు శ్రీమాన్, శరత్‌చంద్ర, ముక్కామల వేణు, గుమ్మా రఘు, తియ్యగూర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాదర్బార్ గ్రీవెన్స్' సమస్యలను పరిష్కరించాలి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ప్రజాదర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలను సంబంధితాధికారులు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని బాపట్ల నియోజకవర్గ విజన్‌యాక్షన్ ప్లాన్ యూనిట్-సీపీఏపీ (పి4) కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని బాపట్ల ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

మెప్మా వార్షిక సంచికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగేశన

మెప్మా వార్షిక సంచికను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ఆనంద్‌పాల్, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, సీఎంఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలలో నిర్మాణాలకు టీటీడీ సహకారం

పిట్టలవానిపాలెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గ్రామాలలో ఎటువంటి దేవాలయాల నిర్మాణం చేపట్టినా తిరుమల-తిరుపతి దేవస్థానం శ్రీవాణిట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు సహకారం అందిస్తుందని త్రిముఖ దేవాలయాలకు చెందిన ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. ఆయా గ్రామ కమిటీల వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో ఆలయాలు లేని యెడల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇతర వివరాలకు సమీప దేవదాయశాఖాధికారులను సంప్రదించవచ్చునన్నారు. హిందు ధర్మవ్యాప్తికి టీటీడీ చేస్తున్న బృహత్తర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే నరేంద్రవర్మను కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలు

బాపట్లరూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తూ డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి పొందిన బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్స్‌గా నియమితులైన పల్నాటి శ్రీరాములు, డి.పద్మావతి, సుజాత శుక్రవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసచివాలయాల ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా సమర్థవంతంగా పని చేయాలని కోరారు.


ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న డిప్యూటీ ఎంపీడీవో శ్రీరాములు

అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా పేదలకు చేయూత

కర్లపాలెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చేయూతనందిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు, గ్రామ ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ ఎం.వి.రాజుపాలెంలో ఒక నిరుపేదకు 10 కేజిలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని, షేక్ ఇబ్రహీం, షేక్ బాషా, బహదూర్ బాషా, రియాజ్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

కల్లాల్లో ధాన్యాన్ని పరిశీలించిన అధికారులు

కర్లపాలెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నర్రావారిపాలెం, సమ్మెటవారిపాలెం, పేరలి గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని మండల వ్యవసాయాధికారి సుమంత్‌కుమార్, ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు పరిశీలించారు. తుఫాన్ హెచ్చరికలు కారణంగా 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలకు వేసుకోవాలని, గోనెసంచులు అవసరమైన వారు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రైతులు మూడు రోజులు కోతలు కోయవద్దని, కోసిన ధాన్యాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్ ఎ రకానికి క్వింటాలకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 కనీస మద్దతు ధర కల్పిస్తుందని చెప్పారు.

మహాత్మాజ్యోతిరావుపూలేకు ఘన నివాళి

బాపట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : అణిచివేతకు అస్త్రంగా మహాత్మా జ్యోతిరావుపూలే నిలిచారని భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు కొచ్చెర్ల వినయ్‌రాజు అన్నారు. జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాపూలే చూపిన మార్గం నేటికి సమాజానికి వెలుగుచూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి

బాపట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు రుణాలతోపాటు పలు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని బాపట్ల జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఆనంద్‌సత్యపాల్‌ను కృపా వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ నూతన కార్యవర్గం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సొసైటీ అధ్యక్షుడిగా కె.సింగ్‌పాల్, కన్వీనర్‌గా ఎం.సులోచనారాణి, బాపట్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ అమీర్ హంజా, బాపట్ల సిటి మిషన్ మేనేజర్ సభ్యులుగా ఎన్.సుబ్రహ్మణ్యం, కాలేషా నియమించటం జరిగిందన్నారు.

అమ్మిశెట్టి రాధాకృష్ణమూర్తి మృతికి సంతాపం

చుండూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండల జనసేన పార్టీ అధ్యక్షుడు, మున్నంగివారిపాలెం సర్పంచ్ అమ్మిశెట్టి శ్రీరామమూర్తి తండ్రి రాధాకృష్ణమూర్తి (75) శుక్రవారం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పరామర్శించి మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు.


ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో వెంకటేశ్వర్లు

విద్యార్థి స్థాయిని బట్టి విద్య నేర్చుకునేందుకు సహకారం

వేమూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి స్థాయిని బట్టి విద్య నేర్చుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వంలో నూతన విద్య విధానానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. సర్వశిక్ష అభియాన్ ద్వారా పర్సనలైజ్ అడాప్టివ్ లెర్నింగ్ విధానాన్ని విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని పాఠశాలలను గుర్తించింది. వాటిలో జంపని పాఠశాల ఆ స్థానాన్ని దక్కించుకుంది. సంబంధించిన విధానాన్ని అమలు చేసేందుకు పాల్ ల్యాబ్ ఎంఈవో శుక్రవారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు బదరి నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు తెలుగు, లెక్కలు, ఇంగ్లీష్ సబ్జెక్టులలో బేసిక్ ప్రశ్నల ద్వారా వారి స్థాయిని గుర్తించి దానిని బట్టి పాఠ్యాంశాల్లోని అంశాలను పూర్తిగా అవగాహన అయ్యేందుకు ప్రభుత్వం ఈ ప్రక్రియను ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 అంకారావు, క్లస్టర్ హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రాంబాబు, పార్థసారథి, సత్యవతి, ప్రకాష్, ఎస్ఎంసీ చైర్మన్ విజయబాబు పాల్గొన్నారు.

అంటువ్యాధులు విజృంభించకుండా చర్యలు : కమిషనర్

రేపల్లె, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఖాళీ స్థలాల్లో నిలిచిన వర్షపునీరు కారణంగా అంటువ్యాధులు విజృంభించకుండా చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ కె.సాంబశివరావు తెలిపారు. పట్టణంలోని 23వవార్డు శివాలయం ఎదురుగా ఖాళీస్థలంలో నిలిచిన నీటికి చుట్టూ శుక్రవారం బ్లీచింగ్ చల్లి చర్యలు చేపట్టారు. నిలిచిన వర్షపు నీరును ఆయా స్థల యజమానులు బయటకు పోయేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శివాలయం వద్ద నిలిచిన నీటిని బయటకు పంపించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.


23వ వార్డులో నిలిచిన మురుగునీటిపై బ్లీచింగ్ చల్లుతున్న మున్సిపల్ అధికారులు

రైతు సేవా కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకోవాలి

నగరం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రైతుసేవా కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.రమేష్‌బాబు అన్నారు. మండలంలోని నగరం ఆర్‌ఎస్‌కే కొనుగోలు కేంద్రాన్ని శనివారం వ్యవసాయ డిప్యూటీ తహసీల్దార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈనెల 29, 30వ తేదీలలో వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో కోతలను ప్రస్తుతానికి వాయిదా వేసుకోవాలని, ఇప్పుడు వరకు కోత కోసిన ధాన్యాన్ని రైతుసేవా కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని ఆయన సూచించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమను సంప్రదించాలని తద్వారా తమ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.


ధాన్యం లోడ్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి రమేష్‌బాబు తదితరులు

నేడు వెల్లటూరులో రైతన్న మీ కోసం

భట్టిప్రోలు (కొల్లూరు), నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రైతన్న మీ కోసం - అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శనివారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసకుమార్ శుక్రవారం తెలిపారు. వెల్లటూరులో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని, మండలంలోని రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతు సంక్షేమం కోసం ప్రణాళికలు

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో రైతులు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు ఊసా రాజేష్ అధ్యక్షతన ఎన్టీఆర్ పురవేదిక వద్ద 35 మంది రైతులకు మూడు కోట్ల మూడు లక్షల పది వేల రూపాయల సీసీ రుణాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఎక్కువగా నష్టపోకుండా ఉండే విధంగా ఆయా ప్రాంతాలను బట్టి పంటలు వేసే విధానానికి రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. జగన్ పాలనలో సహకార సంఘాలు నిర్వీర్యం అయ్యాయని నిధులు కూడా దుర్వినియోగం చేశారని విమర్శించారు. నియోజకవర్గంలో వేమూరు సహకార సంఘం పరిధి ఎక్కువని తద్వారా రైతులకు సేవలను మెరుగుపరచాలని అధ్యక్షుడు రాజేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, జీడీసీసీ బ్యాంకు మేనేజర్ ప్రశాంతి, సొసైటీ డైరెక్టర్లు గంటా శ్రీనివాసరావు, గవిని లక్ష్మీదుర్గ, కార్యదర్శి భూపతి శామ్యూల్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కరపత్రాలను పంపిణీ చేసి రైతు సమస్యలపై మాట్లాడారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.


వేమూరులో రైతులకు సీసీ రుణాల చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

యువత ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలి : ఆర్డీవో

రేపల్లె, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. స్థానిక అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో రాష్ట్రనైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో మంత్రి అనగాని సహకారంతో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 17 కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారని యువత వారి నైపుణ్యాన్ని బట్టి ఉద్యోగావకాశాలు పొందాలని సూచించారు. మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ 334 మంది జాబ్ మేళాకు హాజరు కాగా వారిలో 97 మంది కంపెనీలకు ఎంపిక అవ్వటం జరిగిందన్నారు. 142 మంది షార్టులిస్టు అవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి మాధవి, కమిషనర్ కె.సాంబశివరావు, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, బీజేపీ నాయకులు మాణిక్యారావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రామలక్ష్మి

సమష్టి కృషితో మండలాభివృద్ధి : ఎంపీడీవో

రేపల్లె, నవంబరు 28(ఆంధ్ర జ్యోతి) : తీరప్రాంతంలోని మం డలాన్ని సమష్టి కృషితో అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీడీవో సీహెచ్ రవికుమార్ అన్నారు. మండలప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని 28 పంచాయతీలను అభివృద్ధి చేయాల్సిన వివిధ పనులను గుర్తించి ఆయాగ్రామాల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేందుకు చర్చించారు. ఆయన మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులతో మండలాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళతామని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపర్చటం, తాగునీరు, రహదారులు అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెనుమాల సుశీల, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రవిబాబు

విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు

చెరుకుపల్లి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లిమండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్‌లో డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, హైజంప్, లాంగ్ జంప్, క్యారమ్స్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం డి.రాంబాబు మాట్లాడుతూ ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించి విభిన్న ప్రతిభావంతులలో ప్రతిభను వెలికితీద్దాం అన్నారు. వి.జస్వంత్ రన్నింగ్‌లో, కె.అనిల్‌కుమార్ క్యారమ్స్‌లో, వి.చరణ్ మ్యూజికల్ చైర్స్‌లో గెలుపొందారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను ఈనెల 29న జిల్లాస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నాయక్, ఎ.బాలాజీ, ఐ.అరుణ, భవితసెంటర్ ఉపాధ్యాయులు టీవీ మహాలక్ష్మి, రవీంద్రబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి : ఎంపీడీవో

నగరం, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : గుంతల రహదారులకు మరమ్మతులు నిర్వహించి ప్రయాణికుల ఇక్కట్లను తొలగించామని నగరం మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. నగరం-పిట్లవారిపాలెం ఆర్ అండ్ బీ రహదారికి శుక్రవారం మరమ్మతులు చేశామని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని మిల్లుకు తరలించేందుకు ఈ రహదారిలో గుంతల వలన పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఆర్టీసీ బస్సులు సైతం ఈ రహదారిలో రావాలంటే గుంతల వలన నరకప్రాయంగా ఉంటుందని, కొందరు టీడీపీ నాయకుల సహకారంతో మరమ్మతులు నిర్వహించామన్నారు. దీనిపై ప్రయాణికులు, ఆర్టీసీ డ్రైవర్లు సైతం హర్షం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.


రోడ్డు మరమ్మతులను పరిశీలిస్తున్న ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు

విత్తనాభివృద్ధిలో వినూత్న ఒరవడి

● పాడి నుంచి పంటల సాగుపై దృష్టిసారించిన సంగం డెయిరీ.. ● నూతన ఆవిష్కరణలతో మార్కెట్‌లోకి విత్తనాలు..

పొన్నూరు, నవంబరు28(ఆంధ్రజ్యోతి): దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న సంగం డెయిరీ.. విత్తనాభివృద్ధిపై దృష్టిసారించింది. పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార దిశగా పరిశోధనలు మొదలు పెట్టింది. రైతులకు అవసరమైన, అధిక దిగుబడులిచ్చే.. చీడపీడలు సమర్థంగా తట్టుకునే విత్తనాలను అభివృద్ధి చేస్తూ.. మార్కెట్‌లోకి ప్రవేశ పెడుతోంది. సాగును లాభసాటిగా మార్చే ప్రక్రియలో.. సంగం సీడ్ ప్రాజెక్టును చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ 2021లో ప్రారంభించి.. అనతి కాలంలోనే అనేక పరిశోధనలతో వరి, అపరాల విత్తనాల్లో మేలైన రకాలను రైతులకు అందజేస్తున్నారు. విత్తన రంగంలో జీవితకాలం వివిధ ప్రయోగాలు, పరిశోధనలు జరిపి విజయవంతమైన ప్రముఖ విత్తన శాస్త్రవేత్త డాక్టర్ ఆలపాటి సత్యనారాయణను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఈ ప్రాజెక్టుకు నియమించారు. ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆశయాలకు అనుగుణంగా డాక్టర్ సత్యనారాయణ వరి, మినుము, పెసర, చిక్కుడు, టమోటో, బెండ వంటి హైబ్రీడ్ విత్తనాలను అభివృద్ధి చేసి రైతులకు అందించడం ప్రారంభించారు. 53 ఏళ్ల అనుభవంలో ఆయన ఇప్పటి వరకు 109 రకాల విత్తనాలను అభివృద్ధి చేశారు.

అపరాల అభివృద్ధి

కృష్ణా పశ్చిమ డెల్టాలో రబీలో రెండవ పంటగా అపరాల పంటలైన మినుము, పెసర పైర్లను రైతులు అధికంగా సాగు చేస్తుంటారు. సంగం సీడ్ ప్రాజెక్ట్‌లో మినుము, పెసర విత్తనాలను సైతం అభివృద్ధి చేశారు. రైతులు ఎక్కువగా కోరుకునే పాలిష్ రకం మినుములు, ఎస్ఎస్‌బీ-2 అలాగే సాధా రకం ఎస్ఎస్‌బీ-1 అభివృద్ధి చేసి రైతులకు అందిస్తున్నారు. ఈ రకం మినుము పల్లాకు తెగులను సమర్థంగా తట్టుకొనే ప్రత్యేక రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటుంది. గతేడాది ఎస్ఎస్‌బీ-2 రకం సాగు చేసిన రైతులు అత్యధికంగా 13.25 క్వింటాళ్ల దిగుబడి పొందారు. పెసర విత్తనాలు ఎస్ఎస్‌జీ-3 బీమ్ రకం అభివృద్ధి చేశారు. ఈ రకం గింజ లావుగాను, అధిక బరువుతో దిగుబడి ఇచ్చే విధంగా అభివృద్ధి చేశారు. ఈ విత్తనాలను సాగు చేసేందుకు రైతులు అసక్తి చూపుతున్నారు. చిక్కుడు సాగు చేసే రైతుల కోసం ఎస్ఎస్‌డీబీ-1 చెట్టు చిక్కుడు రకాన్ని అభివృద్ధి చేశారు. మిరప, బెండ, మొక్కజొన్న వంటి అనేక రకాల కూరగాయలు విత్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంగం సీడ్స్ ప్రాజెక్టు నిరంతరం పనిచేస్తుంది.

రుద్ర టమోటాకు డిమాండ్



సంగం సీడ్ ప్రాజెక్టు రూపొందించిన రుద్ర టమోటా హైబ్రీడ్ విత్తనాలకు అత్యధిక డిమాండ్ ఉంది. చిత్తూరు, మదనపల్లి, కుప్పం వంటి ప్రాంతాల్లోనే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోనూ టమోటాను అధికంగా పండిస్తారు. రుద్ర టమోటా విత్తనం చీడపీడలను తట్టుకొని, అత్యధిక రోజులు నిల్వ ఉండే సామర్థ్యంతో.. ఆకర్షణీయమైన రంగుతో అధిక దిగుబడులు ఇస్తుండటంతో డిమాండ్ ఉంది. గతేడాది టమోటా పంటను కాయ కుళ్లు తెలుగుల ఆశించి రైతులను నష్టపరిస్తే.. రుద్ర పంట మాత్రం తెగుళ్లు సమర్థంగా తట్టుకుంది. రైతులకు అధిక దిగుబడులు ఇచ్చి లాభాలను చూపింది. ఎకరాకు 80 టన్నుల వరకు దిగుబడి వస్తోంది. చిత్తూరు జిల్లాతో పాటు రాయలసీమ ప్రాంతంలో కూడా ఈ రకం అధికంగా సాగవుతోంది.

రైతుల ఆర్థికాభివృద్ధి లక్ష్యం



రైతులు పాడి పరిశ్రమతో పాటు వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించే లక్ష్యంతో నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సంగం సీడ్ ప్రాజెక్టును ప్రారంభించాం. అనతి కాలంలోనే రైతుల ఆదరాభిమానాలు చూరగొనడం హర్షణీయం.

- ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, చైర్మన్ సంగం డెయిరీ

అధిక దిగుబుడులు



చీడపీడలు తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలను అందించడమే సంగం సీడ్ ప్రాజెక్టు లక్ష్యం. విత్తన రంగంలో 53 ఏళ్ల అనుభవంతో రైతులకు లాభాలు ఇచ్చే విత్తనాలను అందిస్తున్నాం. ఇప్పటికే డెల్టా ప్రాంతంలో సంగం సీడ్ ప్రాజెక్టు రూపొందించిన వరి విత్తనాలు రైతుల ఆదరాభిమానాలు పొందుతున్నాయి. ఇటీవల తుఫానును సైతం తట్టుకొని.. అధిక దిగుబడులు ఇచ్చే అవకాశం ఉంది.

- డాక్టర్ సత్యనారాయణ, శాస్త్రవేత్త

వరిలో దిగుబడి విప్లవం



సంగం సీడ్ ప్రాజెక్టు రూపొందించిన ఎస్ఎస్ఆర్-2, ఎస్ఎస్ఆర్-4 వరి విత్తనాలు రైతుల మన్ననలు పొందుతున్నాయి. ఎస్ఎస్ఆర్-2 రకం పంట 135 రోజుల్లో చేతికి వస్తుంది. కంకి పెద్దదిగాను, గింజ నాణ్యతతోను, బీపీటీలను పోలి ఉంటుంది. అంతేకాకుండా చీడపీడలను, పురుగులను సమర్థంగా తట్టుకొని రైతులకు తక్కువ పెట్టుబడితో పంట చేతికి వస్తుంది. ఈ రకం ధాన్యంలో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్న వారు కూడా తినవచ్చు.

● ఎస్ఎస్ఆర్-4 రకం పంట 140 రోజుల వ్యవధిలో చేతికి వస్తుంది. కంకి పెద్దదిగాను, దృఢమైన పిలకలు, దుబ్బుతో ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకొని నిలబడుతుంది. కింకిలో 400 గింజలు ఏర్పడటం దీని ప్రత్యేకత. ఒక్కో దుబ్బులో 25 పిలకలు ఉండి.. అధిక దిగుబడి వచ్చేలా ఈ విత్తనం అభివృద్ధి చేశారు. డెల్టా ప్రాంతంలో ఈ రెండు రకాల వరి విత్తనాలను రైతులు సాగు చేసి.. ఈ ఏడాది ఖరీఫ్‌లో 45 నుంచి 50 బస్తాల దిగుబడి సాధిస్తామని చెబుతున్నారు.

'బర్లీ'.. బంద్

(5వ పేజీ తరువాయి)

పొగాకు కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ చేపట్టినప్పుడు రైతుల్లో హర్షం వ్యక్తమైంది. కానీ అంకం ముగింపుకొచ్చేసరికి సేకరణ ప్రక్రియపై బర్లీ రైతుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో పెండింగ్ బకాయిలతో సహా నాలుగు జిల్లాల పరిధిలో మొత్తం రూ.150 కోట్ల వరకు బర్లీ రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మార్క్‌ఫెడ్ చెబుతోంది. బకాయి ఉన్న రూ.38 కోట్లను గురువారం బర్లీ రైతుల ఖాతాల్లో జమ చేశామని, బర్లీ పొగాకు కొనుగోళ్లలో మార్క్‌ఫెడ్ పాత్ర దాదాపుగా ముగిసిందనే స్పష్టతను అధికారులు ఇచ్చారు.

గిడ్డంగుల ఖాళీపై దృష్టి..

ఖరీఫ్ ధాన్యం దిగుబడులు పెద్దఎత్తున వస్తుండడంతో గోడౌన్లలో నిల్వ ఉన్న బర్లీ పొగాకును ఖాళీ చేయించడంపై మార్క్‌ఫెడ్ దృష్టి పెట్టింది. నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న ఏఎంసీ గోడౌన్‌లతో పాటు వేర్‌హౌసింగ్ గోదాములను కూడా బర్లీ నిల్వల కోసం మార్క్‌ఫెడ్ తీసుకున్న విషయం తెలిసిందే. బాపట్ల జిల్లాలో 66 ఏఎంసీ గోదాములు ఉండగా, 18 చోట్ల బర్లీ నిల్వలే ఉన్నాయి. గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిధిలో దాదాపు 12 చోట్ల బర్లీ నిల్వలను ఉంచారు. ధాన్యం దిగుబడులు మరో వారం రోజుల్లో ఊపందుకోనున్నాయి. ఆ సమయానికే గోడౌన్‌లను ఖాళీ చేయించడంపై యంత్రాంగం దృష్టి సారించింది. బర్లీ పొగాకును ప్రాసెసింగ్ ప్రక్రియ కోసం టెండర్లను ఆహ్వానించాలనే నిర్ణయానికి మార్క్‌ఫెడ్ వచ్చింది.

మూఢం..శుభకార్యాలకు విరామం

(5వ పేజీ తరువాయి)

మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘిగా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులు ఈసారి మూఢంలోనే కలిసిపోతాయి.

మూఢం అంటే

జ్యోతిష శాస్త్రం ప్రకారం ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి.. వాడుక భాషలో మూఢమి(చీకటి) అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడు అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడుతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభ సూచికం కాదని సూచిస్తున్నారు.

వ్యాపారులపై ప్రభావం

శుభకార్యాలు లేకపోతే.. వివాహ మండపాలు, ఫంక్షన్ హాళ్లు, వస్త్ర, ఆభరణాల దుకాణాలు, స్వర్ణకారులు, క్యాటరింగ్, ఫొటో, వీడియో గ్రాఫర్లు, టెంట్‌హౌస్, పూల దుకాణాలు, లైటింగ్, డీజేలు, అద్దె కార్లు, బస్సులు, సన్నాయి మేళం ఇలా సంబంధిత వర్గాలు నెలల కొద్ది నష్టపోవాల్సి వస్తుంది. పౌరోహిత్యంపై ఆధారపడ్డ వారికి గడ్డుకాలమే.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం శుక్రవారం నాటికి 581.60 అడుగులు ఉంది. ఇది 287.62 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3972 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 15,272 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 15,272 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

కార్తికం తర్వాత తగ్గిన బంతిపూల కాంతి

● కేజీ రూ.70 నుంచి రూ.30కి ధర పతనం

● లాభాలు లేవంటున్న రైతులు



నరసరావుపేట మండలం ఇసప్పాలెం గ్రామంలో బంతిపూలతోట

నరసరావుపేట రూరల్, నవంబరు 28 (ఆంధ్ర జ్యోతి): కార్తిక మాసం కాంతులు తగ్గగానే మార్కెట్లో రోజుకో రకంగా బంతిపూల ధర మారిపోతూ వస్తోంది. కార్తిక మాసంలో కిలో రూ.70 నుంచి రూ.80 వరకు ధర పలికింది. ప్రస్తుతం రూ.30 నుంచి రూ.40 కంటే ఎక్కువ ధర పలకడం లేదు. కార్తికం తర్వాత కాంతినివ్వని బంతిపూల కారణంగా రైతు మోమున కళ తప్పింది. నరసరావుపేట మండలంలోని ఇసప్పాలెం, నరసరావుపేట, గురవాయపాలెం, ములకలూరు, అగ్రహారం, జొన్నలగడ్డ తదితర గ్రామాల్లో పలువురు రైతులు బంతిపూల సాగు చేశారు. వాణిజ్య పంటల్లో స్తోమతకు మించి పెట్టుబడులు పెట్టి ఇబ్బంది పడేకన్నా.. పూల సాగులో తక్కువ పెట్టుబడితో ఎంతైనా పర్వా లేదు లాభం దక్కుతుందనే ఆశ పలువురు రైతులను బంతిసాగు వైపునకు మళ్లించింది. పెట్టుబడి తక్కువే అయినా తీరా అమ్మకం మొదలయ్యాక ధరల హెచ్చు తగ్గుల కారణంగా ఆశించిన ఫలితం రాదని పలువురు రైతులు చెప్తుతున్నారు. కార్తిక మాసంలో క్వింటాల్ రూ.6 వేల వరకు వెళ్లినా రూ.5 వేలకు తగ్గకుండా బంతి అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం కొంత మంది అయ్యప్పలు దీక్ష విరమణకు శబరిమలకు తరలి వెళ్లడంతో బంతిపూలకు కొంతమేర డిమాండ్ తగ్గింది. ఇసప్పాలెం గ్రామానికి చెందిన ఒక రైతు కేవలం 50 సెంట్ల పొలంలో బంతిసాగు చేసి 5 టన్నుల పూలు అమ్మినట్లు చెప్తున్నారు. కార్తీకం తరువాత పూసిన పూలకు మాత్రం ఇప్పుడు క్వింటా రూ.3 వేలకు (కిలో రూ.30) దిగజారిపోయింది. బంతి సాగులో ధరల దోబూచులాట కారణంగా ఆశించిన లాభాలు రావడం లేదని రైతులు చర్చించుకుం టున్నారు.

అర ఎకరాలో బంతి సాగు



కొన్నేళ్లుగా వాణిజ్య పంటలకు స్వస్తి పలికి బంతిపూల తోటను అర ఎకరం పొలంలో సాగు చేశాను. ఇప్పవరకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టాను. నెల రోజులుగా బంతిపూలు కోతకు వస్తున్నాయి. ఇప్పటి వరకు పెట్టుబడి వచ్చేసింది. మరో నెల రోజుల పాటు పూలు కోతకు వస్తాయి. ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కేజీ పూల కోతకు రూ.10 కూలి అవుతోంది.

- అల్లూరి కోటేశ్వరరావు, రైతు

ఎస్సీ లంక భూముల రైతులకు రిజిస్ట్రేషన్లు

తుళ్లూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా బోరుపాలెం, రాయపూడి పెద లంక, పూర్ణయ లంక, ఉద్దండ్రాయునిపాలెం, వెంకటపాలెం, మందడం లంక భూములకు సంబంధించిన అసైన్డ్ ల్యాండ్ భూములకు కేటాయించిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌ల పక్రియ ప్రారంభమయినట్టు మంత్రి నారాయణ చెప్పారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో లంక అసైన్డ్ ల్యాండ్‌ను పెండింగ్‌లో పెట్టారని దానిని కూటమి ప్రభుత్వం క్లియర్ చేసిందన్నారు. లంక భూముల సమస్యలను పరిష్కరించమని రైతులు కోరిన మీదట సీఎం ప్రత్యేక దృష్టి సారించటంతో విషయం కొలిక్కి వచ్చిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

ఆర్థిక నగరానికి.. అంకురార్పణ

(5వ పేజీ తరువాయి)

ప్రాంతీయ బ్యాంకు కార్యాలయాల శిలాఫలకాలు, 2 ఇన్సూరెన్స్ సంస్థల శిలాఫలకాలను ఆమె శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత రాయపూడిలో ఇటీవల ప్రారంభించిన ఏపీసీఆర్డీఏ కార్యాలయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, బ్యాంకు ఉన్నతాధికారులతో కలిసి ఆమె సీఆర్డీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన తొలి పైలాన్‌ను ఆమె ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు మరో పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా బ్యాంకు అధికారులు అక్కడ నిర్మించబోయే భవనాల నమూనాలను వారికి వివరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, పొంగూరి నారాయణ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, మంత్రి పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజులు వరుసగా మిగిలిన పైలాన్లను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో కేంద్ర ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు ప్రసంగించారు.

రైతులకు అండగా నిలవాలి : చంద్రబాబు

బ్యాంకులు కిసాన్ క్రెడిట్ రుణాలు ఇస్తే చాలదని, భూములిచ్చిన రైతుల త్యాగాలను గుర్తించి తగు రీతిలో వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు. ఐదేళ్లు తమకు అన్ని విధాలా తోడ్పాటు ఇవ్వాలని, ఆ తర్వాత దేశ ఆర్థిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తామని నిర్మలా సీతారామన్‌ను కోరారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి, అమరావతి అభివృద్ధికి అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తున్న కేంద్రం బ్యాంకు స్ట్రీట్ నిర్మాణంతో ఆర్థిక ప్రగతికి పునాదులు పడ్డాయన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు, కలెక్టర్ తమీమ్‌అన్సారియా, సీఆర్డీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వే పూర్తయినా.. పాట్లు తప్పడం లేదు!

● సుమోటో కరెక్షన్స్‌లో నెలల తరబడి జాప్యం ● తహసీల్దార్ల ప్రతిపాదనలు ● కలెక్టరేట్‌లో నో క్లియరెన్స్ ● లాక్ అవుతున్న ఎల్‌పీ నంబర్లు ● అడంగల్‌కు దరఖాస్తు చేసుకోలేక రైతుల ఇబ్బందులు

గుంటూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): భూముల రీ-సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సుమోటో కరెక్షన్స్(ల్యాండ్ పార్శిల్ మ్యాప్) జరగడం లేదు. దీని వలన రైతులు అనేక సమస్యలను జిల్లాలో ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భూమి లే అవుట్ పర్మిషన్(ఎల్‌పీ) నంబరు మీ భూమి ఆన్‌లైన్ పోర్టల్‌లో లాక్ అయి ఉంటోంది. ఈ కారణంగా అడంగల్ కోసం కనీసం దరఖాస్తు కూడా చేసుకోలేని దుస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని సంబంధిత రైతులు పలుమార్లు తహసీల్దార్లు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి సమస్యని పరిష్కరించడంలో జాప్యం జరుగుతోంది. గత కొన్ని నెలల నుంచి రెవెన్యూకి సంబంధించిన అంశాలపై ఉన్నతస్థాయి సమీక్ష జరగకపోవడంతో ఇలాంటి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో సంతృప్తి శాతం తెలుసుకొనేందుకు ప్రభుత్వం నిర్వహిస్తోన్న ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్‌లో రైతులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు.

సర్వే తీరు ఇలా..

జిల్లాలోని 17 మండలాల్లో నెట్ ఏరియా 1882.05 చదరపు కిలోమీటర్లు ఉంది. మొత్తం 212 గ్రామాలకు గాను, 62 గ్రామాల్లో సర్వే పూర్తి చేశారు. 101 గ్రామాల్లో సర్వే కొనసాగుతుండగా 49 గ్రామాల్లో అసలు సర్వేనే ప్రారంభించ లేదు. అర్బన్, అటవీ భూముల్లో రీ-సర్వే మొదలు కాలేదు. ఏ ఒక్క మండలంలోనూ అన్ని గ్రామాల సర్వేని పూర్తి చేయలేదు. రీసర్వే పూర్తి చేసిన గ్రామాల్లో నైసర్గిక విస్తీర్ణం ప్రకారం ఫైనల్ ఆర్‌వోఆర్‌ని కూడా ప్రకటించారు. అయితే చాలా గ్రామాల్లో డీఎల్‌ఆర్, నైసర్గిక విస్తీర్ణాలతో ఎల్‌పీ నంబర్ల విస్తీర్ణం మధ్య వ్యత్యాసం ఉంది. ఉదాహరణకు పెదనందిపాడు మండలంలోని అనపర్రు గ్రామమే తీసుకొంటే మొత్తం 25 ఎల్‌పీ నంబర్లలో ఈ వ్యత్యాసం కనిపించింది. ఎస్ఎఫ్ఈ(షేప్ ఫైల్ ఎక్స్‌టెంట్), డీఎల్‌ఆర్, ఫైనల్ ఆర్‌వోఆర్ విస్తీర్ణాలు ఒకలా ఉంటే భూనక్ష ఎల్‌పీఎం విస్తీర్ణం మరోలా ఉంది. దీని వల్ల రైతులు అడంగల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. ఇందుకు కారణం వాళ్ల ఎల్‌పీ నంబరు ఆన్‌లైన్‌లో లాక్ అయి ఉండడం.. దీంతో కొన్ని మండలాల తహసీల్దార్లు డీఎల్ఆర్ విస్తీర్ణంలో సవరణల కోసం ప్రతిపాదనలను ఆర్‌డీవో/సబ్ కలెక్టర్ ద్వారా కలెక్టరేట్‌కు పంపించారు.

అడంగల్ పొందలేక..

ఈ ప్రతిపాదనలకు సంబంధించి వెబ్‌ల్యాండ్‌లో లాక్ అయిన ఎల్‌పీఎం నంబర్లు, మండల, గ్రామ సర్వేయర్ల రిపోర్టులు, ఇతరత్రా పత్రాలను కూడా నివేదించారు. అయితే కలెక్టరేట్‌లో నెలల తరబడి వీటిని క్లియర్ చేయడంలో జాప్యం జరుగుతోంది. వీటికి సంబంధించి సర్వే ఏడీ, ఆర్‌డీవో/సబ్ కలెక్టర్ రిమార్కులను పొందుపరచాల్సి ఉంది. అప్పుడే జాయింట్ కలెక్టర్ వద్ద ఫైల్ క్లియర్ అయి సుమోటో కరెక్షన్స్ వెబ్ ల్యాండ్‌లో జరుగుతాయి. నెలల తరబడి కలెక్టరేట్‌లో ఫైళ్లు పెండింగ్‌లో ఉండటంతో సుమోటో కరెక్షన్స్ జరగని రైతులు అడంగల్ పొందలేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. బ్యాంకుల నుంచి రుణాలు కూడా తీసుకోలేని పరిస్థితి. అలానే భూములు విక్రయించుకోవాలన్నా కుదరడం లేదు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ రెవెన్యూకి సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టాలని రైతులు కోరుతోన్నారు.

సహకార వ్యవస్థ బలోపేతం..ఆర్థిక అంతరాలకు పరిష్కారం

● ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ఆచార్య నన్నపనేని



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ అంజయ్య

బాపట్ల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న ఆర్థిక అంతరాల తగ్గింపునకు సహకార వ్యవస్థ బలోపేతమే పరిష్కార మార్గమని ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ఆచార్య నన్నపనేని అంజయ్య అన్నారు. బ్యాంక్ బాపట్ల బ్రాంచ్, ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025.. సదస్సును శుక్రవారం బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ కాలేజి ఆఫ్ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ ఆడిటోరియం నందు అసోసియేట్‌డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బేగ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అచార్య నన్నపనేని అంజయ్య మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 13 ఏళ్ళల్లో రెండోవసారి సహకార సంస్థగా ప్రకటించడం సహకార వ్యవస్థ ప్రధాన్యతను మరింత విస్తృత చేస్తుందన్నారు. బ్రాంచ్ ఇన్‌చార్జి డైరెక్టర్, బ్యాంక్ చార్టెడ్ అకౌంట్ పి.వెంకటమల్లికార్జునరావు మాట్లాడుతూ విశాఖ నగరంలో 1916 ఫిబ్రవరి 5వ తేదిన కార్యక్రమాలు ప్రారంభించిన బ్యాంక్ నేడు తెలుగు రాష్ట్రాలలో 57 బ్రాంచ్‌ల ద్వారా బహుళ రాష్ట్రాల అర్బన్ బ్యాంక్‌గా ప్రజలకు సేవలందిస్తుందని తెలిపారు. అనంతరం భారత ఆర్థిక వ్యవస్థలో సహకార సంఘాల పాత్ర, సమాజంలో సహకార సంఘాలపాత్ర అనే రెండు అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి.. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

● ఏఎన్‌యూలో పూలేకు ఘన నివాళి



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ, రెక్టార్

ఏఎన్‌యూ, నవంబర్ 28 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని పూలే అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఆచార్య ఎం.త్రిమూర్తిరావు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్థంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. వర్సిటీ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య గంగాధరరావు, రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, ప్రిన్సిపాళ్లు సురేష్‌కుమార్, వీరయ్య, సమన్వయకర్త త్రిమూర్తిరావు స్థానిక పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీసీ గంగాధరరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారన్నారు. నేటి యువత పూలే మార్గంలో పయనించాలని కోరారు. రెక్టార్ శివరామ ప్రసాద్ మాట్లాడుతూ పూలే సేవలు ఏనలేనివన్నారు. సమన్వయకర్త త్రిమూర్తిరావు మాట్లాడుతూ పూలే కేంద్రం ఆధ్వర్యంలో పలు సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూ ఆయన ఆశయాలను సమాజంలోకి తీసుకెళుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణ పోరులో..భాగమవుతాం

● ఏఎన్‌యూ సీఎస్ఆర్ డైరెక్టర్ భవిత

ఏఎన్‌యూ నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ డైరెక్టర్ డాక్టర్ బి. భవిత ఆధ్వర్యంలో మంగళగిరిలోని 6వ బెటాలియన్ కమాండెంట్ ఆఫీసులో.. ఈగల్ టీం ఎస్పీ కె.నగేష్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డాక్టర్ భవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యువతను మాదక ద్రవ్యాల మహమ్మారి నుంచి బయటకు తెచ్చేందుకు చేస్తున్న కృషిలో భాగమవుతామని చెప్పారు. వర్సిటీ ఉన్నతాధికారుల సూచనలతో వివిధ కళాశాలలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ఈగల్ టీంకు, ప్రభుత్వానికి.. సీఎస్ఆర్ ద్వారా తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఎస్పీ నగేష్ స్పందిస్తూ.. సమాజంలో నెలకొన్న మాదక ద్రవ్యాల నియంత్రణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సంయుక్తంగా కార్యక్రమాల నిర్వహణకు తమ సిబ్బందికి సూచనలు చేస్తామని చెప్పారు. సీఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, ఫైన్ ఆర్ట్స్ విభాగపు కో-ఆర్డినేటర్ పి.దేవకాంత్, ఈగల్ టీం గుంటూరు ఎస్ఐ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్పీ నగేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎస్ఆర్ బృందం

వేర్వేరు ప్రాంతాల మధ్య 41 ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల డిమాండ్ మేరకు ఆయా ప్రాంతాలకు 41 ప్రత్యేక రైళ్లను నడుపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు. డిసెంబరు 1 నుంచి 2026 మార్చి 30 వరకు (సోమ)చర్లపల్లి - షాలిమార్(07225) 18 ట్రిప్పులు, డిసెంబర్ 2నుంచి 2026 మార్చి31 వరకు(మంగళ) షాలిమార్-చర్లపల్లి(07226) 18 ట్రిప్పులు,డిసెంబర్2 నుంచి 9వరకు (మంగళ) రామేశ్వరం-తిరుపతి (06080) 2ట్రిప్పులు. డిసెంబర్3నుంచి 10వరకు (బుధ) తిరుపతి - రామేశ్వరం (06079) 2ట్రిప్పులు, నవంబర్29 శనివారం ఛప్రా-ఎంజీఆర్ చెన్నై (05081) మధ్య ప్రత్యేక రైలు నడుస్తుందని అధికారులు తెలియజేశారు.

విశాఖపట్టణం మార్గంలో కొన్ని రైళ్ల రద్దు

గుంటూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్టణం మార్గంలో భద్రత, ఆధునికీ కరణ పనుల కారణంగా కొన్ని రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఈస్టు కోస్టు రైల్వే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. నంబరు. 17239 గుంటూరు - విశాఖపట్టణం సింహాద్రి ఎక్స్‌ప్రెస్ జనవరి 28వ తేదీ నుంచి 30 వరకు, 17240 విశాఖపట్టణం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ జనవరి 29 నుంచి 31 వరకు, 12806 లింగంపల్లి - విశాఖపట్టణం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ జనవరి 29, 30, 12805 విశాఖ పట్టణం - లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ జనవరి 28, 29 తేదీల్లో రద్దు చేశామని పేర్కొన్నది. అలానే 22707 విశాఖపట్టణం - తిరుపతి ఏసీ డబుల్ డెక్కర్ రైలుని జనవరి 29వ తేదీన, 22708 తిరుపతి - విశాఖపట్టణం డబుల్ డెక్కర్ రైలుని జనవరి 28వ తేదీన, 22876 గుంటూరు - విశాఖపట్టణం, 22875 విశాఖపట్టణం - గుంటూరు ఉదయ్ ఎక్స్‌ప్రెస్ లను జనవరి 31వ తేదీన రద్దు చేస్తున్నామని తెలియజేసింది. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని అధికారులు కోరారు.

ఆర్థిక నగరానికి.. అంకురార్పణ

(5వ పేజీ తరువాయి)

ప్రాంతీయ బ్యాంకు కార్యాలయాల శిలాఫలకాలు, 2 ఇన్స్యూరెన్స్ సంస్థల శిలాఫలకాలను ఆమె శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత రాయపూడిలో ఇటీవల ప్రారంభించిన ఏపీసీఆర్డీఏ కార్యాలయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, బ్యాంకు ఉన్నతాధికారులతో కలిసి ఆమె సీఆర్డీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన తొలి పైలాన్‌ను ఆమె ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు మరో పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా బ్యాంకు అధికారులు అక్కడ నిర్మించబోయే భవనాల నమూనాలను వారికి వివరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, పొంగూరి నారాయణ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, మంత్రి పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజులు వరుసగా మిగిలిన పైలాన్లను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో కేంద్ర ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు ప్రసంగించారు.

రైతులకు అండగా నిలవాలి : చంద్రబాబు

బ్యాంకులు కిసాన్ క్రెడిట్ రుణాలు ఇస్తే చాలదని, భూములిచ్చిన రైతుల త్యాగాలను గుర్తించి తగు రీతిలో వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు. ఐదేళ్లు తమకు అన్ని విధాలా తోడ్పాటు ఇవ్వాలని, ఆ తర్వాత దేశ ఆర్థిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తామని నిర్మలా సీతారామన్‌ను కోరారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి, అమరావతి అభివృద్ధికి అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తున్న కేంద్రం బ్యాంకు స్ట్రీట్ నిర్మాణంతో ఆర్థిక ప్రగతికి పునాదులు పడ్డాయన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు, కలెక్టర్ తమీమ్‌అన్సారియా, సీఆర్డీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'బర్లీ'.. బంద్

(5వ పేజీ తరువాయి)

పొగాకు కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ చేపట్టినప్పుడు రైతుల్లో హర్షం వ్యక్తమైంది. కానీ అంకం ముగింపుకొచ్చేసరికి సేకరణ ప్రక్రియపై బర్లీ రైతుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో పెండింగ్ బకాయిలతో సహా నాలుగు జిల్లాల పరిధిలో మొత్తం రూ.150 కోట్ల వరకు బర్లీ రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మార్క్‌ఫెడ్ చెబుతోంది. బకాయి ఉన్న రూ.38 కోట్లను గురువారం బర్లీ రైతుల ఖాతాల్లో జమ చేశామని, బర్లీ పొగాకు కొనుగోళ్లలో మార్క్‌ఫెడ్ పాత్ర దాదాపుగా ముగిసిందనే స్పష్టతను అధికారులు ఇచ్చారు.

గిడ్డంగుల ఖాళీపై దృష్టి..

ఖరీఫ్ ధాన్యం దిగుబడులు పెద్దఎత్తున వస్తుండడంతో గోడౌన్లలో నిల్వ ఉన్న బర్లీ పొగాకును ఖాళీ చేయించడంపై మార్క్‌ఫెడ్ దృష్టి పెట్టింది. నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న ఏఎంసీ గోడౌన్‌లతో పాటు వేర్‌హౌసింగ్ గోదాములను కూడా బర్లీ నిల్వల కోసం మార్క్‌ఫెడ్ తీసుకున్న విషయం తెలిసిందే. బాపట్ల జిల్లాలో 66 ఏఎంసీ గోదాములు ఉండగా, 18 చోట్ల బర్లీ నిల్వలే ఉన్నాయి. గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిధిలో దాదాపు 12 చోట్ల బర్లీ నిల్వలను ఉంచారు. ధాన్యం దిగుబడులు మరో వారం రోజుల్లో ఊపందుకోనున్నాయి. ఆ సమయానికే గోడౌన్‌లను ఖాళీ చేయించడంపై యంత్రాంగం దృష్టి సారించింది. బర్లీ పొగాకును ప్రాసెసింగ్ ప్రక్రియ కోసం టెండర్లను ఆహ్వానించాలనే నిర్ణయానికి మార్క్‌ఫెడ్ వచ్చింది.

మూఢం..శుభకార్యాలకు విరామం

(5వ పేజీ తరువాయి)

మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘిగా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులు ఈసారి మూఢంలోనే కలిసిపోతాయి.

మూఢం అంటే

జ్యోతిష శాస్త్రం ప్రకారం ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి.. వాడుక భాషలో మూఢమి(చీకటి) అంటారు. శుభ కార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడు అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్రగ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడుతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్రమౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభ సూచికం కాదని సూచిస్తున్నారు.

వ్యాపారులపై ప్రభావం

శుభకార్యాలు లేకపోతే.. వివాహ మండపాలు, ఫంక్షన్ హాళ్లు, వస్త్ర, ఆభరణాల దుకాణాలు, స్వర్ణకారులు, క్యాటరింగ్, ఫొటో, వీడియో గ్రాఫర్లు, టెంట్‌హౌస్, పూల దుకాణాలు, లైటింగ్, డీజేలు, అద్దె కార్లు, బస్సులు, సన్నాయి మేళం ఇలా సంబంధిత వర్గాలు నెలల కొద్ది నష్టపోవాల్సి వస్తుంది. పౌరో హిత్యంపై ఆధారపడ్డ వారికి గడ్డుకాలమే.

నల్లబర్లీ పొగాకు రైతుల ఖాతాల్లో నగదు జమ

● రూ.50 కోట్లు జమచేసిన ప్రభుత్వం

పర్చూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నల్లబర్లి పొగాకు విక్రయించి నేటికీ నగదు పొందని రైతులకు ప్రభుత్వం నగదును వారి ఖాతాల్లో జమ చేసింది. మూడు నెలల క్రితం పొగాకు విక్రయించినా.., నేటికీ నగదు జమకాక పోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమస్యను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన అధికార యంత్రాంగం పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్లు నగదును విడుదల చేసింది. అవి రైతుల ఖాతాలో జమ అయ్యాయి. దీంతో నల్లబర్లీ రైతులకు ఊరట నందించినట్లయ్యింది. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండటంతో పెట్టుబడులు లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతులకు ప్రభుత్వం తీసుకున్న చొరవ ఎంతగానో చేయూత నందించి నట్లయ్యింది.

ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు మృతి



మృతి చెందిన హరీశ్

ఇంకొల్లు, నవంబరు 28, (ఆంధ్రజ్యోతి) : అతివేగంతో ద్విచక్రవాహనం నడుపుతూ అదుపుతప్పి రోడ్డు మార్జిన్ లోని కాల్వలో పడి యువ కుడు దుర్మరణం చెందిన ఘటన ఇంకొల్లు-గంగవరం దారిలో శుక్రవారం ఉదయం వెలుగు చూపింది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకా రం ఇంకొల్లుకు చెందిన రావి హరీష్(21) గురువారం రాత్రి తమ స్నేహితుడిని గంగవరంలో వదిలి పెట్టేందుకు స్కూటీపై వెళ్లి తిరిగి వస్తున్నాడు. వేగంగా వస్తున్న స్కూటీ అదుపుతప్పి రోడ్డు అంచులో పడ్డాడు. హరీష్‌పై అదేవాహనం పడడంతో ఎవరూ గమనించకపోవడంతో మృతి చెందాడు. శుక్రవారం హరీష్ మృతి చెందడం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై సురేష్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. హరీష్ తల్లి రాధిక ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించనున్నారు.

ఉపాధి పనులలో లోపాలు లేకుండా చూడాలి

● గతంలో చోటుచేసుకున్న మరోసారి ఏపీడీ విచారణ

బల్లికురవ, నవంబరు28(ఆంధ్రజ్యోతి): వలస కూలీలకు గ్రామాలలోనే పనులు కల్పించేలా ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎక్కడైన లోపాలు జరుగుతుంటే, వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని డ్వామా ఏపీడీ సింగయ్య కోరారు. శుక్రవారం 17వ విడత జరిగిన సామాజిక తనిఖీలో పలు గ్రామాలలో పనులలో జరిగిన లోపాలను తనిఖీ బృందాలు గుర్తించాయి, వీటిపై మరోమారు విచారించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. గురువారం ఏపీడీ సింగయ్య ఉపాధి పనులు చేయించిన సిబ్బందిని విచారణ చేపట్టారు. పనులు ఎక్కడ జరిగాయి, మస్టర్లలో ఉన్న లోపాలు, మరియు కొలతలలో తేడాలపై వారి నుంచి వివరణ తీసుకున్నారు. గతంలో పెద్దఎత్తున బల్లికురవ మండలంలో పనులలో అవకతకలను అధికారులు గుర్తించి బాధ్యుతపై సస్పెండ్ వేటు వేశారు. వారిని కూడా మరో మారు విచారించారు. అనంతరం ఏపీడీ మాట్లాడుతూ పనులలో లోపాలను గుర్తించేందుకు ప్రభుత్వం జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి ఈ కేవైసీ చేయిస్తుందన్నారు. పనుల కూలీలు రెండుమార్లు ఫోటోలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ ఏడాది వెంటనే గ్రామాలలో ఉపాధి పనులు ప్రారంభించి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. ఈ విచారణలో ఎంపీడీవో కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే దామచర్ల ● ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతుల స్వీకరణ



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు విచ్చేసి తమ సమస్యలను ఎమ్మెల్యేకు రాతపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా దామచర్ల ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకోవడంతోపాటు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరిండమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరుతోపాటు, రుణాలు మంజూరు, వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై ఎదురవుతున్న సమస్యలపై ప్రజలు విన్నవించినట్లు తెలిపారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కారం అయ్యేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మత్స్యకారులకు సరుకుల పంపిణీ

కొత్తపట్నం, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): తుఫాన్ బాధిత మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పంపిణీ చేశారు. శుక్రవారం రాత్రి కె.పల్లిపాలెంలో జరిగిన కార్యక్రమంలో మత్స్యకార కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిగడ్డలు తదతర సరుకులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. తీర ప్రాంత గ్రామాలలో అభివృద్ధి తెలుగుదేశం పాలనలో జరిగిందని ఆయన చెప్పారు. గ్రామంలోని 1400 కుటుంబాలకు సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకారులు సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడు గొల్లపోతు పేరయ్య, మత్స్యశాఖ ఏడీ ఎస్.శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

● ట్రెజరీ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు మోహన్‌రావు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ట్రెజరీశాఖ రాష్ట్ర డైరెక్టర్ మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో పెన్షనర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ట్రెజరీశాఖ ద్వారా పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని రకాల సమస్యలను సకాలంలో పరిష్కస్తామని చెప్పారు. అందువల్ల పెన్షనర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు జిల్లాలో ట్రెజరీశాఖ పనితీరు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారుల అధికారులతో ఆయన సమావేశమై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ట్రెజరీశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జగన్నాథరావు, ఒంగోలు సబ్ ట్రెజరీ అధికారి ఎన్‌వీ.కృష్ణ, ఏపీటీఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమణారెడ్డి, ఏటివోలు కేవీకెనడీ, ఏపీటీసీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వీ.కృష్ణ, పి.అక్కేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీవీఎల్ఎస్.వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుకు నివాళులు



సంతనూతలపాడులో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఒంగోలులో ఘనంగా జరిగాయి. స్థానిక వైసీపీ కార్యాలయంలో బీసీ సెల్ అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, నాయకులు కేవీ.రమణారెడ్డి, బొట్లా రామారావు, కుప్పం ప్రసాద్, దుంపా రవణమ్మ, దుంపా చెంచిరెడ్డి, ఉప్పలపాటి ఏడుకొండలు, రొండా అంజిరెడ్డి, క్రాంతికుమార్, పెట్లూరి ప్రసాద్, దాసరి కరుణాకర్, తాతా నరసింహగౌడ్, పాలడుగు రాజీవ్, షేక్ మీరావళి, సయ్యద్ అప్సర్, బత్తుల ప్రమీల, ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

- జిల్లా మాల జేఏసీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని స్థానిక జేఏసీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ కొప్పోలు ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు మేడిది రవికుమార్, శ్రీహరి, జాన్, కత్తి సుదర్శన్, రత్నం, శాంతారావు, లక్ష్మీ, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

- దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు స్థానిక కొత్తమార్కెట్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాకుమాను రవి పాల్గొన్నారు.

- ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో పూలే చిత్రపటానికి రిజిస్ట్రార్ హరిబాబు, ప్రొఫెసర్లు నివాళులర్పించారు. పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీవోఏ రాజమోహన్, సీఈ సోమశేఖర్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ హర్షప్రీత్రందేవ్‌కుమార్ పాల్గొన్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి జ్యోతీరావుపూలే అని టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు పేర్కొన్నారు. సంతనూతలపాడులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పూలే వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఎస్.శ్రీరామ్మూర్తి, సీహెచ్‌వీ.సుబ్బయ్య, అంజయ్య, పోలిశెట్టి, పీఎన్ఎస్.చౌదరి, మాధవి, రంగనాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: పూలే వర్ధంతిని శుక్రవారం చీమకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అణగారిన కులాల ఐక్యవేదిక, బీసీ సంఘాల ఆధ్వర్యంలో బండ్ల కొండలరావు అధ్యక్షతన స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపాన ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పేరం శ్రీనివాసరావు, బీసీ నాయకుడు బత్తుల మల్లిఖార్జునరావు, కోటా రాములు, వేమా బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయాధికారికి ఘన సత్కారం

● హాజరైన జిల్లాలోని న్యాయవాదులు



న్యాయాధికారి భారతిని సత్కరిస్తున్న న్యాయవాదులు

ఒంగోలు(రూరల్), నవంబరు28 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రధానన్యాయాధికారి ఎ.భారతి ఉద్యోగ విరమణను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఒంగోలులోని జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా సత్కరించారు. ఒంగోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బొడ్డు భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయాధికారి భారతి మాట్లాడుతూ తోటి న్యాయాధికారులు, న్యాయవాదులు తాను మంచి తీర్పులు ఇచ్చేందుకు ఎంతగానో దోహదపడ్డారని తెలిపారు. ఇక్కడ ఉద్యోగ విరమణ చేయటం కొంతబాధగా ఉన్నప్పటికీ సంతోషంగానే ఉన్నదన్నారు. కేసుల్లో బాధ్యతగా, సమన్వయంతో ఉంటూ మంచి తీర్పులు ఇచ్చేందుకు అందరూ సహకరించాలని ఆమె సూచించారు. అనంతరం బార్ అసోషియేషన్ అధ్యక్షుడు భాస్కరరావు మాట్లాడుతో జిల్లా న్యాయాధికారి భారతి జిల్లాలో ఎన్నో ఉత్తమమైన తీర్పులు ఇచ్చారని కొనియాడారు. ఆమె సేవలు మరవలేనివని, చిరస్థాయిగా అందరి మనస్సుల్లో నిలిచి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు, కందుకూరు, అద్దంకి బార్ అసోషియేషన్ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వికసిత భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

● హాజరైన క్విస్ కళాశాల అధినేత సూర్యకల్యాణ్ చక్రవర్తి



సీలింగ్‌ఫ్యాన్‌ను అందజేస్తున్న సూర్యకల్యాణ్‌చక్రవర్తి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ్‌చక్రవర్తి వికసిత భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా ఒంగోలు మండలం యరజర్ల గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కిమ్స్ హాస్పటల్ వైద్యాధికారులు సుమారు 150మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత, ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి మాట్లాడారు. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్యపరంగా ఇబ్బంది ఉన్నవారిని గుర్తించి తక్షణం వైద్యశాలకు వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం బ్రహ్మకుమారీస్‌ట్రస్టు, ఎస్ఎస్‌కేసీ ట్రస్టు సంయుక్తంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందించి వారితో కలిసి భోజనం చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యానును అందజేశారు. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, మేకిన్ ఇండియా, వికసిత్ భారత్ తదితర అంశాలపై మాట్లాడారు. గ్రామస్తులకు డెస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు. గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కిమ్స్ వైద్యులు రామాంజనేయులు, విజయలక్ష్మి, కార్తికేయరెడ్డి, ఉదయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త వాసుబాబు, క్విస్ డీన్ వనీత్‌కృష్ణ, పీవోలు శిరీష, వేణుగోపాల్, ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరా నిలిపివేత

ఒంగోలు క్రైం, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఒంగోలు నగరంలో పలుచోట్ల కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ రంగారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక కర్నూల్ రోడ్డు, శ్రీనగర్‌కాలనీ, భారత్‌పెట్రోల్ బంకు, మారుతినగర్, ఆగ్జిలియం స్కూల్, ఎస్‌బీఐ తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపివేస్తారన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సంతనూతలపాడు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో డి.సురేష్ బాబు సూచించారు. మైనంపాడు గ్రామంలో జరుగుతున్న పారిశుధ్యపనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, బ్లీచింగ్ చల్లించాలన్నారు. మంచినీటిని క్లోరినేషన్ చేయించాలన్నారు. మొంథా తుఫాన్ సమయంలో పంచాయతీ సిబ్బంది అందరూ బాగా పనిచేశారని తెలిపారు. మరలా దిత్వా అనే తుఫాన్ ప్రభావం జిల్లాపై ఉందని, ఈక్రమంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అన్నదాత, పీఎం కిసాన్ సంక్షేమ నగదు పత్రాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చాకు కూలీలకు ఇన్సూరెన్స్ కల్పించాలి

సంతనూతలపాడు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): పచ్చాకు కూలీలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయకార్మికసంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పచ్చాకు కూలీలతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పచ్చాకు కూలీలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు, పొగాకు బ్యారెన్ వద్ద వద్ద పనిచేసే కూలీలకు వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరు మేయర్‌పై అవిశ్వాసం దారుణం



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకటపతి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాసం పెట్టడం దారుణమని యాదాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల వెంకటపతి, రాష్ట్ర కన్వీనర్ బత్తిన లక్ష్మీశేఖర్ విమర్శించారు. అవిశ్వాస తీర్మానం పెట్టడాన్ని నిరసిస్తూ అన్ని జిల్లాలో పర్యటిస్తూ శుక్రవారం ఒంగోలుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. నెల్లూరు జిల్లాలోని కొన్ని రాజకీయ పార్టీలు అవిశ్వాస తీర్మానం పెట్టడం సరికాదన్నారు. రిజర్వేషన్ల ద్వారా గిరిజనులకు వచ్చిన అవకాశాలను దెబ్బతీయడం దారుణంగా ఉందని విమర్శించారు. నెల్లూరు మేయర్ గా తన పదవికి వన్నె తెస్తున్న స్రవంతిని పదవి నుంచి తొలగించేందుకు కుట్రలు పన్నడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విధానాలను మార్చుకోకపోతే తగినమూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేవూరి వెంకటేశ్వర్లు, చల్లంపర్ల ప్రసాద్, నారాయణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

9న నారాయణ స్వామి వర్ధంతి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : భూస్వామ్య, సామ్రాజ్యవాద నిరంకుశ పెట్టుబడిదారి కూటమికి వ్యతిరేకంగా పోరాడిన మాదాల నారాయణస్వామి 12వ వర్ధంతి కార్యక్రమాన్ని వచ్చేనెల 9వతేదీన గుంటూరులో నిర్వహిస్తున్నట్లు న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు చిట్టిపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయంలో శుక్రవారం ఈమేరకు పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సీఎస్.సాగర్, నాయకులు బి.పద్మ, అరుణోదయ జాలన్న, అంజయ్య, రాజశేఖర్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పొగాకు వేలం : ఆర్ఎం

మద్దిపాడు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ కేంద్రంలో పరిధిలో సుమారు 2400 బ్యారెన్‌లలో ఐదువేల మంది రైతులు ఉండగా ప్రభుత్వం అనుమతి ప్రకారం 15.34 మిలియన్ కిలోల పొగాకు విక్రయాలు నిర్వహించారు. ఆర్ఎం రామారావు సూచనల మేరకు వేలం కేంద్రం కార్యనిర్వహణాధికారి కోవి రామకృష్ణ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేలం ప్రకియను నడిపించారు. 198 రోజుల పాటు సాగిన వేలం ప్రకియలో రైతు సంఘ అధ్యక్షుడు అబ్బూరి శేషగిరిరావు, నారిపెద్ది వరహాల చౌదరి, మండవ గోవిందరాజులు, బోయపాటి వెంకయ్య, మండవ శ్రీరామమూర్తి, రైతులు సమన్వయంతో సహకరించారు. దాదాపు రూ.304 కోట్ల అమ్మకాలు జరిగాయి. గత నాలుగేళ్ల కంటే ఈ ఏడాది అధికంగా పొగాకు సాగు చేశారు. తుఫాన్ల దెబ్బకు పొగాకు దెబ్బతినిపోవడంతో రైతులకు నష్టం కలిగిందని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని అబ్బూరి శేషగిరిరావు కోరారు. 40 కంపెనీలు వేలంలో పాల్గొనగా సగటున రూ.297.99 ధర నమోదైంది.

పదో తరగతి పరీక్షల ఫీజు గడువు పెంపు


ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపును పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా వచ్చేనెల 6వతేదీ వరకు, రూ.50 రుసుంతో 9వతేదీ వరకు, రూ.200 అపరాధ రుసుంతో 12వతేదీ వరకు, రూ.500 రుసుంతో వచ్చేనెల 15వతేదీ వరకు చెల్లించవచ్చని చెప్పారు. ప్రభుత్వం చివరి అవకాశం కల్పించినందున ప్రధానోపాధ్యాయులందరూ విద్యార్థులు త్వరగా ఫీజులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

డ్వాక్రా రుణాల అవకతవకలపై విచారణ

ఒంగోలు(రూరల్), నవంబరు28(ఆంధ్రజ్యోతి): ఒంగోలు మండలం దేవరంపాడు దళితవాడ గ్రామ పంచాయతీలో శుక్రవారం డ్వాక్రా రుణాల అవకతవకలపై వెలుగు సీసీలు షేక్ మస్తాన్, స్వర్ణలత విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలు సంఘాల మహిళలు మాట్లాడుతూ రుణాలు పూర్తిగా చెల్లించామని, వాటిని బ్యాంక్‌కు చెల్లించకుండా స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

● ఏఐసీసీ కార్యదర్శి నవీన్‌జావిద్



నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న ఏఐసీసీ కార్యదర్శి నవీన్‌జావిద్

కొండపి, నవంబరు28 (ఆంధ్రజ్యోతి): రాహుల్‌గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని ఏఐసీసీ కార్యదర్శి నవీన్‌జావిద్ అన్నారు. కొండపిలో కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం కొండపి వచ్చారు. ఈ సందర్భంగా కొండపిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీని గ్రామస్థాయి నుంచి, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తున్నామన్నారు.

పంట పొలాలను ముంచెత్తుతున్న దుమ్ము ధూళి

పెట్టుబడి నష్టపోతామంటున్న రైతులు

బల్లికురవ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : బల్లికురవ మార్టూరు అర్అండ్‌బి రోడ్డులో రోడ్ల వెంబడి ఉన్న పంటలకు దుమ్ము ధూళితో నష్టం వాటిల్లుతోంది. నిత్యం వందలాది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో తారు రోడ్డు మట్టి రోడ్డుగా మారింది. దీంతో రోడ్డుపై నుంచి వస్తున్న దుమ్ము పంటలపై పడి ఎదుగుదల లేకుండా పోతున్నాయి. అధికారులు కనీసం మరమ్మతులు చేయడం లేదని లక్షలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసినప్పటికీ, రోడ్డు దుమ్ముతో పంట చేతికి రావటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ముతో ఏటా పంటల సాగు సీజన్‌లో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు వాహనాలు వెళుతుంటే వెనుక వచ్చే ప్రజలు దుమ్ముతో ఉక్కిరి బిక్కిరి అయి ప్రమాదాల బారిన కూడా పడుతున్నారు.





లారీ వెంబడి లెగుస్తున్న దుమ్ము, పత్తిచేలపై పడిన దుమ్ము



అధ్వానంగా ఉన్న రహదారి

బల్లికురవ-మార్టూరు అర్అండ్‌బీ రోడ్డులో నాలుగు కిలోమీటర్ల రోడ్డు పూర్తిస్థాయిలో తారు రోడ్డు మట్టి రోడ్డుగా మారింది. ఈ రోడ్డులో ముందు వాహనం వెళితే వెనక వెళ్లే వారు దుమ్ములో మునిగి పోతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. అధ్వానంగా తయారైన నాలుగు కిలోమీటర్ల రోడ్డు కిరువైపులా నక్కబొక్కలపాడు, మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామాలకు చెందిన రైతులు మొక్కజొన్న, మిర్చి, కంది, పొగాకు, కూరగాయాల పంటలను బోరు బావులు వర్షాధారంగా సాగు చేశారు. ఈ పంటలు రోడ్డు నుంచి వస్తున్న దుమ్ముతో ఎదుగుదల లేకుండానే ఎండి పోతున్నాయి. రైతులు పలుమార్లు తాము పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నామని రోడ్డును వెంటనే అభివృద్ధి పరచాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని బల్లికురవ మార్టురు అర్అండ్‌బీ రోడ్డును అభివృద్ధి పరిచే వరకు ప్రతి రోజు రోడ్డుపై ఉదయం సాయంత్రం దుమ్ము రాకుండా నీటిని చల్లించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

అవీ..ఇవీ..

హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్థుల పట్ల ప్రేమగా మెలగాలి

● మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు



మాట్లాడుతున్న చైర్మన్ సాంబశివరావు

చీరాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత విడనాడి, ప్రేమగా మెలగాలని మున్సిపల్ చైర్మన్ మిం చాల సాంబశివరావు అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినా న్ని పురస్కరించుకుని నియంత్రణ సంస్థ, జిల్లా నియంత్రణ సమీకృత వ్యూహం దిశా, టిఐ ఆశా రేఖ మహిళామండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పీడీ సాగర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు సీఐ శేషగిరిరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటరావు, ఏఎన్‌ఎం సీయోను కుమారి, మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీతో విద్యార్థుల్లో నూతనోత్సాహం



జోయల్‌ను అభినందిస్తున్న లోకేష్

చీరాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : వినూత్న రీతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించి నూతన ఉత్సాహం నింపిన కూటమి ప్రభుత్వం తీరు హర్షనీయమని ఎస్‌ఆర్అండ్‌ఓ ఎంఎం హైస్కూల్ హెచ్ఎం సాల్మన్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న పాఠశాల పదవ తరగతి విద్యార్థి మోనిష్ జోయల్‌కు అభినందనసభ నిర్వహించారు. ఈ క్రమంలో పొందిన అనుభూతిని అడిగి తెలుసుకున్నారు. జోయల్ వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడంతో అవకాశం దక్కినట్లు వివరించారు. జోయల్ మాదిరిగా ఇతర విద్యార్థులు ఉత్తమంగా రాణించాలని చెప్పారు.

డిసెంబరు 5న వీఆర్‌ఏల ధర్నా



మాట్లాడుతున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్

పంగులూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వీఆర్‌ఏలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం డిసెంబరు 5న తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.బందగిసాహెబ్ అన్నారు. పంగులూరు మండల వీఆర్‌ఏల సంఘ సమావేశం స్థానిక రోటరీభవన్‌లో శుక్రవారం నిర్వహించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబరు 5న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకురాలు పి.జ్యోతి, అద్దంకి మండల అధ్యక్షులు ధనరాజుపల్లి నాగేశ్వరరావు, నరశింహరావు, కార్యదర్శి కనపర్తి స్వాములు, పంగులూరు మండల అధ్యక్షులు కవల వీరయ్య, వి.ఆర్.ఏ.లు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

అద్దంకిటౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వీఆర్‌ఏలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టి వెంటనే పరిష్కరించాలని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్ అన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో అద్దంకి, కొరిశపాడు, జె. పంగులూరు మండలాల వీఆర్‌ఏల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బందగీ సాహెబ్ మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పేస్కేలు, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. డిసెంబరు 5న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో వీఆర్‌ఏలు అందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వీఆర్‌ఏల సంఘం అధ్యక్షురాలు జ్యోతి, సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు మర్రిపూడి నరసింహరావు, సంఘ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కనపర్తి స్వాములు, రుద్రు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో పంచసూత్రాలు విలువైనవి

అద్దంకిటౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): రైతన్న- మీ కోసం' కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో ముఖ్యమంత్రి పంచసూత్రాల పాత్ర ఎంతో విలువైనదని ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మణికేశ్వరం గ్రామంలో వ్యవసాయ సిబ్బందితో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి పంచసూత్రాల కరపత్రాలను రైతులకు అందజేశారు. వ్యవసాయంలో నూతన పద్ధతులు సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు షేక్ కరిముల్లా, లగ్గిశెట్టి అంజయ్య, వీఏఏ సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

బల్లికురవ, నవంబరు28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు బల్లికురవ ఉన్నత పాఠశాల ఆవరణలో అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఆటల పోటీలు శనివారం మధ్యాహ్నం నుంచి నిర్వహించనున్నట్లు ఎంఈవోలు శ్రీనివాసరావు, రమేష్‌లు తెలిపారు. పురుషులకు క్రికెట్ పోటీలు, మహిళలకు త్రోబాల్ టోర్నమెంట్ పోటీలు జరుగుతాయని అన్ని పాఠశాలలకు చెందిన వ్యాయమ ఉపాధ్యాయులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు

బల్లికురవ, నవంబరు28 (ఆంధ్రజ్యోతి): బల్లికురవ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోటరీక్లబ్‌అఫ్ మార్టూరు, ఎఫర్ట్ వారి ఆర్థిక సహకారంతో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనంగా ఉండేలా తమ వంతు మొక్కలను నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, గోనుగొంట్ల రవికుమార్, రోటేరీయన్ గంగాధర్, మలినేని గోవిందరావు, ఉపాధ్యాయులు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్స్ అందజేత

ఇంకొల్లు, నవంబరు 28, (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు రోటరీ క్లబ్, క్లబ్‌సభ్యులు దాత జెట్టి స్వామి సహకారంతో పేద దివ్యాంగులకు శుక్రవారం వీల్‌చైర్స్ అందజేశారు. ఇంకొల్లుకు చెందిన రామిశెట్టి శ్రీనివాసరావు, విజయకుమారి, పఠాన్ షబీర్, కలవకూరు తులసీ, ఎడ్లూరి మనోజ్‌లకు వీల్‌చైర్స్ అంజేశారు. సుమారు రూ.15 వేల విలువైన వీల్ చైర్లను రోటరీక్లబ్, జెట్టి స్వామి సంయుక్తంగా నిధులు సమకూర్చి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు బలగం కోటేశ్వరరావు, కార్యదర్శి అలవల రామవరెడ్డి, ట్రెజర్ గోరంట్ల నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి అడ్డగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు సొంతింటి కల సాకారం చేస్తాం

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రతి మహిళ సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రజా కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందని, ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పీ4 కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇబ్బడిముబ్బడిగా రేషన్ కార్డులు తొలగించారన్నారు. దీంతో నిరుపేదలకు సంక్షేమాలు అందకపోవడంతో పాటు నిలువ నీడ కూడా లేక అవస్థలు పడుతున్నట్లు ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. ప్రతి అర్జీని స్వయంగా స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నూతన గృహాలకు అందిన అర్జీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 261 అర్జీలు రాగా, సుమారు 220 నివేశన స్థలాలు, నూతన గృహాలకు సంబంధించి ఉండగా, 29 పింఛన్‌లు, 12 ఇతర సమస్యలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంపీ చైర్మన్ జనార్ధనరావు, పట్టణ అధ్యక్షులు సురేష్, నాయకులు, గుద్దంటి చంద్రమౌళి, నాదెండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు వ్యాకరణ పుస్తకాల అందజేత



పుస్తకాలతో విద్యార్థులు

పంగులూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నూజెళ్లపల్లె ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు టైమ్స్ ఫౌండేషన్ వారు ఆంగ్ల వ్యాకరణ పుస్తకాలను బహూకరించారు. పాఠశాలలో ఆరవతరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.రవీంద్రబాబు ఆయన సతీమణి తాటి సరోజిని వ్యాకరణ పుస్తకాలను అందజేశారు. హెచ్ఎం జంపని వెంకటేశ్వర్లు (జేవీఆర్) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూనాటి బసవయ్య, మోపర్తి వెంకటేష్, రామినేని శివరంజని, గద్దే అపర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు కేమా వీరాంజనేయులు, ఏడుకొండలు, బత్తుల లావణ్య పాల్గొన్నారు.

జాతీయ వెబ్‌నార్‌కు విశేష స్పందన

అద్దంకిటౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కేఆర్‌కే డిగ్రీ కళాశాల, గుంటూరు సెయింట్ ఆన్స్ మహిళ డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ అండ్ కంప్యూటర్ సైన్స్ ద్వారా మేధ అనే శీర్షికతో ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన వెబ్‌నార్‌కు విశేష స్పందన లభించిందని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేల్పుల మోహనరావు తెలిపారు. ముందుగా పలు యూనివర్సిటీల నుంచి పలు విభాగాల ప్రొఫెసర్‌లు, వివిధ కళాశాలల అధ్యాపకులు తమ ప్రసంగాలను వినిపించారని తెలిపారు. కార్యక్రమానికి మొత్తం 575 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. 29 మంది విద్యార్థులు వక్తృత్వ పోటీలో పాల్గొనగా వారిలో ముగ్గురిని విజేతలుగా ప్రకటించినట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.2వేలను కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన టి. జాన్‌బానియస్ పొందగా, రెండవ బహుమతి రూ.1500లను కర్నూల్ సిల్వర్ జూబ్లీ కళాశాలకు చెందిన ఈ. లక్ష్మీనరసింహరావు, మూడవ బహుమతి రూ.1000ని గురుకుల పాఠశాల అద్దంకికి చెందిన పావని గెలుచుకున్నారన్నారు. జాతీయ స్థాయిలో ఇంత చక్కని కార్యక్రమం నిర్వహించిన కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పలువురు ప్రముఖులు, విద్యవేతలు అభినందించారు.

ప్రసవ సమయంలో శిశువు మృతి

- వైద్యశాల వెలుపల తండ్రి శివయ్య నిరసన
- ద్రోణాదుల ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఘటన

మార్టూరు, నవంబరు28 (ఆంధ్రజ్యోతి): ప్రసవ సమయంలో శిశువు మృతిచెందిన ఘటన మండలంలోని ద్రోణాదుల ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శుక్రవారం చోటుచేసుకొంది. జంగ్రాజుపల్లి పరమేశ్వరి అనే మహిళ శుక్రవారం ప్రసవం కోసం వచ్చింది. గురువారం ఇద్దరు మహిళా వైద్యురాళ్లు పద్మజ, డెల్ఫిన్‌ల ఆధ్వర్యంలో ఆమెకు ప్రసవం చేశారు. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే శిశువు ఉలుకు పలుకూ లేకపోవడంతో 108కి సమాచారం అందించారు. వారు ఆస్పత్రి వద్దకు వచ్చి తల్లి, బిడ్డను మార్టూరులోని ప్రాంతీయ వైద్యశాలకు తీసుకొచ్చారు. దీంతో మార్టూరు ఆస్పత్రి వైద్యులు తల్లి బిడ్డను పరీక్షించారు. వారిలో బిడ్డ చనిపోయినట్లు ధ్రువీకరించారు. అనంతరం తల్లిబిడ్డను వారి భర్త, బంధువులు ద్రోణాదుల గ్రామంలోని తమ ఎస్సీ కాలనీలోని ఇంటికి తీసుకువెళ్లారు. ఇదిలా ఉండగా చనిపోయిన బిడ్డ తండ్రి, పరమేశ్వరి భర్త శివయ్య, ఆయన బంధువులు వైద్యులు నిర్లక్ష్యవైఖరి కారణంగా తన బిడ్డ చనిపోయారని, ఆరోపిస్తూ ఆస్పత్రి బయట నిరసన తెలిపారు. రెండు గంటల సేపు బైఠాయించారు. అంతేగాకుండా శివయ్య తరఫు బంధువులు వైద్యులతో, సిబ్బందితో వాదనకు దిగారు. అయితే బిడ్డను బతికించడానికి ప్రయత్నం చేశామని, తల్లి ప్రాణం కాపాడటానికి తప్పనిసరి పరిస్థితుల్లో డెలివరీ చేయాల్సి వచ్చిందని నచ్చజెప్పడంతో వారు వెనుతిరిగారు.



ఆస్పత్రి వరండా వద్ద బైఠాయించిన శివయ్య

తల్లిప్రాణం కాపాడడం కోసమే డెలివరి

ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు ఆమెకు డెలివరీ చేశాం. ఉమ్మ నీరు పోవడంతోపాటు, ఆమెను ద్విచక్రవాహనంపై ఆస్పత్రికి తీసుకొచ్చారు. సాధారణ డెలివరీ చేస్తున్న సమయంలో మొదట బిడ్డ కాళ్లు బయటకు వచ్చాయి. తరువాత బిడ్డను బయటకు తీశాం. ఈ సమయంలో ఆమెను ఇతర ఆస్పత్రికి పంపించడానికి సమయం లేదు. తల్లి, బిడ్డను బతికించడానికి ప్రయత్నం చేశాం. తరువాత వారిని మార్టూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటరుకు 108 వాహనంలో పంపించాం. ఈ విషయాన్ని డీఎంఅండ్‌హెచ్‌వోకు ఆమె భర్తకు చెప్పాం.

డాక్టరు పద్మజ

పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న విజయ్‌కుమార్

అద్దంకిటౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మహాత్మ జ్యోతిబాపూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ఎదగాలని, వైఫల్యాన్ని జయించి ముందుకు సాగాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి జీఎస్ఆర్‌కేఆర్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్ర వారం అద్దంకిలోని చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో జ్యోతి రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా విజయ్‌కుమార్, విజయ శ్రీ తదితరులు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతు పూలే దంపతులు చేసిన త్యాగం వలనే స్త్రీలు సమాజంలో అక్షరాస్యులుగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వహకురాలు పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపాల్ సురేంద్ర, దమ్ము ఆదికేశవులు, వెంకటేష్, శోభన్, చంటి, హనుమంతరావు, రాంబాబు, రాజ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే త్యాగాలు చిరస్మరణీయం : తహసీల్దార్

కారంచేడు : జ్యోతిబాపూలే త్యాగాలు చిరస్మరణీయమని కారంచేడు తహసీల్దార్ నాగరాజు అన్నారు. 'గులాంగిరి' పుస్తకంతో కులవ్యవస్థను శాస్త్రీయంగా విమర్శించి దళిత హక్కుల కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేదని దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1873 లో సత్యశోధక సమాజ్‌ను స్థాపించి శూద్రులు, అతిశద్రులకు విద్య, సమాన హక్కులు అందించారన్నారు. స్త్రీ విద్యకోసం ఆయన చేసిన కృషి భారత సామాజిక చరిత్రలో ఒక మైలురాయి వంటిదని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మండలస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు ఎంపిక

పంగులూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జె.పంగులూరు మండల స్థాయి పురుష ఉపాధ్యాయుల క్రికెట్‌జట్టు ఎంపిక శుక్రవారం కొండమంజులూరులో నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశానుసారం రాష్ట్రంలో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనేందుకు మండల స్థాయిలో ఉపాధ్యాయుల క్రికెట్‌కు ఎంపిక చేశారు. ఎంఈవో వీరాంజనేయులు ఎంపిక ప్రారంభించగా, వివిధ క్యాడర్లకు చెందిన 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరిలో క్యాడర్ వారీగా 16 మందిని మండల క్రికెట్ జట్టుకు ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ మండల సమన్వయకర్త ఏ.హనుమయ్య తెలిపారు. జట్టుకు ఎంఈవో వీరాంజనేయులు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారని, డివిజన్ స్థాయిలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్. జిల్లా కార్యదర్శి కొండా ప్రతిమ, హెచ్ఎం ఐ.అనిత, వ్యాయామ ఉపాధ్యాయులు మదుమూర్తి, శేషగిరి, హరిబాబు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ క్రికెట్ జట్టు ఎంపికను ప్రారంభిస్తున్న ఎంఈవో వీరాంజనేయులు

నేడు మహిళ త్రోబాల్ జట్టు ఎంపిక

మండలస్థాయి త్రోబాల్ మహిళా ఉపాధ్యాయుల జట్టు ఎంపిక శనివారం పంగులూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈవో వీరాంజనేయులు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఎంపిక కార్యక్రమంలో ఆసక్తిగల మహిళా ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.

రేపు ఇంకొల్లు రామమందిర స్వర్ణోత్సవాలు

ఇంకొల్లు, నవంబరు 28,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు-పర్చూరు రోడ్డులోని రామ మందిరం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 30న ఆదివారం స్వర్ణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రామమందిరం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 7 గంటలకు గణపతి పూజ, 11 గంటలకు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అందరూ హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాయితీ రుణాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

చినగంజాం, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ రుణాలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని ఎంపీడీవో కె.ధనలక్ష్మి, చింతగుంపల్లి సర్పంచ్ వైనారాయణరావులు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు డీఆర్‌డీవో ఆధ్వర్యంలో బ్యాంకు ఆఫ్ బరోడా చింతగుంపల్లి శాఖ అందజేసిన రూ.25,50,000ల రాయితీ రుణాల చెక్కులను లబ్దిదారులకు శుక్రవారం అందజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని ఎంపీడీవో అన్నారు. రుణాలను సక్రమంగా చెల్లిస్తూ జీవనోపాధులతో మహిళలు ఆర్థికప్రగతి సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం గడ్డె పెదసుబ్బారావు మాట్లాడుతూ చింతగుంపల్లి గ్రామానికి చెందిన దారా విజయలక్ష్మికి పీఎంఈజీపీ పథకం ద్వారా డీజేకి పది లక్షల రూపాయల రుణం అందజేసినట్లు తెలిపారు. ఇచ్చిన రుణంలో రూ.3,50,000లు రాయితీ పోను మిగిలిన రూ. 6,50,000 లు చెల్లించవలసి ఉంటుందన్నారు. పీఎంఈజీపీ పథకం ద్వారా అదే గ్రామానికి చెందిన బెజ్జం రమాదేవికి కంప్యూటర్ ఎంబ్రాయిడ్ కింద ఐదు లక్షలు అందజేసినట్లు తెలిపారు. దీనిలో రూ.1,75,000లు సబ్సిడీ పోను మిగిలినది చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. మరో ఐదుగురికి ముద్ర పథకం కింద రూ.10.50 లక్షలు అందజేసినట్లు ఏపీఎం తెలిపారు. కార్యక్రమంలో సీసీలు కె.వెంకటస్వామి, మాధవి, వీవోఏలు ప్రమీల, పరిమళ లితశ్రీలు పాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎంపీడీవో, సర్పంచ్

నానో యూరియా పిచికారి చేయండి

అద్దంకిటౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేనువుకొండ పునరావాస కాలనీ సమీపంలో కొంగపాడు గ్రామానికి చెందిన రైతు రామారావుకు చెందిన చెందిన పొగాకు పొలంపై పొరపాటున కలుపు మందును స్ప్రే చేశారు. దీంతో మొక్కలు ఎండిపోతుండగా, ఆయన వ్యవసాయాధికారును స్పందించారు. స్పందించిన ఏవో పొగ మొక్కలపై నానో యూరియా, 19.19.19 గానీ, 28.28 గానీ స్ప్రే చేయాలన్నారు. ఆయన వెంట ఏఈవో కోటేశ్వరరావు, రైతులు ఉన్నారు.

సామాజిక సేవే లక్ష్యంగా ముందడుగు

పీఏసీఎస్ చైర్మన్ విన్నకోట సతీష్

నూతలపాడు(పర్చూరు), నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నూతలపాడు సహకార సంఘం చైర్మన్ విన్నకోట సతీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని నూతలపాడు గ్రామంలో దివ్యాంగులకు చెవిటి మిషన్లు, బెల్ట్‌లు, చేతికర్రలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విన్నకోట మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామంలో రూ.2లక్షల వ్యయంతో 10 ట్రై సైకిళ్లు, 80 చెవిటి మిషన్లు, 50 నడుం బెల్ట్‌లతో పాటు, చేతికర్రలను కూడా అందజేసినట్లు పేర్కొన్నారు.



యంత్ర పరికరాలను అందజేస్తున్న పీఏసీయస్ అధ్యక్షుడు సతీష్

నేడు అద్దంకిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

● హాజరుకానున్న ఏఐసీసీ పరిశీలకులు శరత్‌అహేర్

అద్దంకి,నవంబరు28(ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం శనివారం సాయం త్రం 4 గంటలకు అద్దంకిలోని అంబేడ్కర్ భవన్ లో జరుగుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ అడుసుమల్లి కిషోర్‌బాబు తెలిపారు. ముఖ్య అతిథిగా ఏఐసీసీ పరిశీలకులు మధ్యప్రదేశ్‌కు చెందిన శరత్ అహేర్, మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం, పీసీసీ జనరల్ సెక్రటరీ గంటా అంజిబాబులు హాజరవుతారన్నారు.